SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS:

అంబెత్తరఆయుర్వేదఫార్మసీ (రిజిష్టర్డు)
సప్తధాతురసాయనం
రక్తవృద్ధి, బలము చేకూర్చు దివ్యమూలికా ఫలరసాయనం
కౌమారునకునేడేవాయిండి
పరిణామశూలహరి
పరిణామశూలలకు దివ్యౌషధము
హెడ్ ఆఫీసు: మారుటేరు. ప.గో. జిల్లా
2 కళ్ళు చాస్త్రయ ఆయుర్వేద ఔషధములు బులభించును

ఆంధ్రపత్రిక

కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా వారిచేతయాదుచేయబడిన ప్రశస్తమైన
వాతనిర్వాణ
సంధివాతము, వాతనొప్పులు, ఉదరశోషము, మూత్రశోషము మొదలగు వాటిని నివారించుటకుపయోగించబడును
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలో ఏజంట్సు: ఆక్మి ట్రేడింగ్ ఏజన్సీస్
పి.బి.నెం.116. విజయవాడ-1.
కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా-1

Regd. No. H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 116

విజయవాడ, సోమవారం 26-7-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శి పదవులకు గడువు తొలగింపు

ఎ.ఐ.సి.సి. నిర్ణయం: హైదరాబాదు నిబంధనల మినహాయింపుకు కార్యవర్గానికి అధికారం

మొరార్జీ ప్రతిఘటన: ప్రధాని విజ్ఞప్తిపై ఓటింగ్ లేకుండా సభలో తీర్మాన ఆమోదం

బెంగుళూరు, జులై 25 :

కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శుల రెండు సంవత్సరాల పదవీ కాలానికి సంబంధించి ప్రత్యేక పరిస్థితులలో మినహాయింపులు చేయడానికి కార్యవర్గానికి అధికారంఇవ్వాలన్న తీర్మానాన్ని, ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి అనంతరం ఎ. ఐ. సి. సి. నేటి సాయంకాలం ఓటింగ్ లేకుండా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ మొరార్జీ తీవ్రంగా ప్రతిఘటించినప్పటికి ఓటింగ్ విషయంలో పటుబట్టలేదు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ దానిని బలపరచారు.

కార్యవర్గ సభ్యుడు శ్రీ మొరార్జీ దేశాయ్, తాము తమ అంతరాత్మ ప్రబోధాన్ని అణిచి వేయదలచుకోలేదని చెబుతూ, తీర్మానాన్ని వ్యతిరేకించారు.

కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులు రెండవ సారి ఆ పదవులలో ఉండడాన్ని నిషేధిస్తూ అఖిలభారత కాంగ్రెసు సంఘం 1958 అక్టోబరులో హైదరాబాదులో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానంమంచి మినహాయింపులు చేసేందుకు కార్యవర్గానికి అధికారం ఇవ్వాలని సూచించే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ చవాన్ ఇలా అన్నారు:

"హైదరాబాదు తీర్మానాన్ని రద్దుచేయ్యాలని సూచించే రెండు అనధికార తీర్మానాలు కార్యవర్గం ముందుకు వచ్చాయి. కార్యవర్గం ఈ సమస్యను పరిశీలించి, ఒక రాజీ తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. ఆమోదానికి పెట్టాలని నిశ్చయించింది. నిర్ణీత కాలానికి మించి పదవిని చేపట్టటంపై హైదరాబాదు తీర్మానం ఒక విధమైన అనర్హతను విధించిందని చెప్పవచ్చు.

"కాంగ్రెసు సంస్థలోకి నవయువకులను ఆకర్షించి, వారు బాధ్యతగల పదవులు నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు కల్పించటమే హైదరాబాదు తీర్మానం ప్రధాన ధ్యేయం. స్వర్గీయ ప్రధాన మంత్రి నెహ్రూపై కార్యవర్గం ఆ తీర్మానాన్ని ఆమోదించింది.

"అయితే ఆ తీర్మానం కాంగ్రెసు నిబంధనావళికి సంబంధించిన అధికరణమేమీ కాదు. అన్ని సందర్భాలలోనూ అదే అమలు జరగాలని లేదు. కాంగ్రెసు పార్టీ అన్ని రంగాలలోనూ దేశ భవితవ్యాన్ని తీర్చి దిద్దుతోంది. అది ఏమి చేసినా, దేశంలో కొన్ని పరిణామాలు సంభవిస్తాయి.

"అవసరమైనప్పుడు మినహాయింపులను అనుమతించడమే ఈ నిర్ణయం లక్ష్యం కాబట్టి కాంగ్రెసునియమావళిని సవరించడానికి బదులు తీర్మానాన్ని తీసుకు రావటం జరిగింది.

"ప్రస్తుత తీర్మానం ఆ పదుపాయాన్ని అభిపజేయగలదని విదితమవుతోంది. హైదరాబాదు తీర్మానం వెనుక విజ్ఞత కలదన్న విషయం ఆమోదించటం జరిగింది. అయితే మినహాయింపులు చేయవలసిన సందర్భాన్ని కొన్ని రావచ్చు.

"మినహాయింపులు చేయవలసి వచ్చినప్పుడు కార్యవర్గం జాగ్రత్తగా ఆలోచిస్తుంది. ప్రస్తుత తీర్మానాన్ని విశాల దృక్పథంలో పరిశీలించవలసి ఉంటుంది. ఇది ఎవరి స్వ

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ సుందరయ్య ఆరోగ్యస్థితి

బ్రహ్మానందరెడ్డి, సుబ్బారెడ్డి ప్రభృతుల పరామర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 : ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఎమ్. చెన్నారెడ్డిగారు, శాసనసభ కార్యదర్శి శ్రీ జె. వి. చౌదరి ఇవ్వాళ ఉదయం ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శ్రీ సుందరయ్యగారిని కుశలప్రశ్నలు వేశారు. శ్రీ సుందరయ్య పరిస్థితి మెరుగుగా వున్నది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంకాలం బెంగుళూరు నుంచి ఇక్కడికి తిరిగి వచ్చాక తమ బసలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడిన వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళి శ్రీ సుందరయ్యను పరామర్శ చేశారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి శ్రీమతి రాధమ్మ కూడా వెళ్ళారు.

పెరోల్ బాండుపై సుందరయ్య సంతకం

పదిహేనులోజాలపాటు పెరోల్‌పై విడుదలకు ఆ బాండుపై అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య సంతకంచేశారు.

(నిన్న ఆయనను పెరోల్‌పై విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు శ్రీ సుందరయ్య ఆబాండుపై సంతకం చేయడానికి నిరాకరించారు.)

చికిత్స నిమిత్తమై ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలోవున్న సుందరయ్య హైదరాబాద్—సికింద్రాబాద్‌లనుదాటి బయటకు వెళ్ళకూడదు.

వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశం శ్రీనగర్‌లో

బెంగుళూరు, జులై 25 : వచ్చే అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశం సెప్టెంబరులో శ్రీనగర్‌లో జరగవచ్చునని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. మన్యాన్ తెలిపారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంపై ప్రధాని వ్యాఖ్య

బెంగుళూరు, జులై 25 : ఎ.ఐ.సి.సి. సమావేశంలో కాంగ్రెసు ఐక్యత ఆవశ్యకత గురించి జరిగిన చర్చలపట్ల ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హర్షం వ్యక్తపరిచారు.

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ఆమోదించబడిన రెండు తీర్మానాలు ఎక్కువగా పార్టీ ఐక్యతకు సంబంధించినవని శ్రీ శాస్త్రి సభ్యులనుంచి వెళ్ళేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

కాంగ్రెసువాదులు ఈ తీర్మానాలను అనుగుణంగా నడుచుకుని, దేశాన్ని సరియైన మార్గంలో నడపగలరనడంలో తనకు పరిపూర్ణమైన విశ్వాసం ఉన్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని గురించి తమ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా ప్రధాని పై విధంగా వ్యాఖ్యానించారు.

—:o:—

కృష్ణానదికి వరదలు

బీజపూరు, జులై 25 : కృష్ణా నదిలో వరదల మూలంగా బీజపూరు—జాంఖండీ, పోలాపూరు—పాండ్రీ రహదారులపై రాకపోకలు నిలిపివేయ బడినవని బీజపూరు ఎక్జిక్యూటివ్ యింజనీరు తెలియ చేస్తున్నారు. బీజపూరు—జాంఖండీల మధ్య కమ్యూనికేషన్లు తెగిపోయినవి.



"కచ్ ఒప్పందం దేశగౌరవ ప్రతిష్ఠలకు భంగకరం కాదు"

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రధానిశాస్త్రి పునరుద్ఘాటన

బెంగుళూరు, జులై 25 :

కచ్-సింధ్ సరిహద్దు వివాదంపై భారత్-పాక్ ఒప్పందం మన ప్రాదేశిక సమగ్రతనే కాక, మనజాతి గౌరవ ప్రతిష్ఠలను కూడా పరిరక్షించినదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో చెప్పారు.

కచ్‌ఒప్పందంపై విమర్శలకు సుస్పష్టంగా సమాధానం చెబుతూ, ప్రధానమంత్రి యిలా అన్నారు:— మనం ఏకాకులమై కాక ప్రపంచ వ్యవస్థలో అంతర్భాగంగా జీవిస్తున్నామన్న విషయం మనం జ్ఞాపకం ఉంచుకోవలిసి ఉంది. ఇట్టి పరిస్థితులలో మనం అనుసరించిన పద్ధతి మనదృష్ట్యానేకాక, యావత్ప్రపంచ పరిస్థితిదృష్ట్యా కూడా సర్వశ్రేష్ఠమైనది.

ప్రధాని శ్రీ శాస్త్రి మొత్తం గంటసేపు ప్రసంగించారు. ప్రసంగం చివరిభాగంలో కచ్‌సమస్యను ఆయన ప్రస్తావించారు. ఇటీవల జరిపిన తమ విదేశ పర్యటనానుభవాలను ఆయన లిఖిత రూపంలోని ప్రసంగపాఠం నుంచి చదివారు.

వచ్చే నవంబర్‌నెల 5 వ తేదీన ఆసియా, ఆఫ్రికా అధినాయకసభను జరుపడానికై అల్జీరియా ప్రభుత్వం చేస్తున్న యత్నాల ఫలప్రదం కావలన్న ఆకాంక్షను వ్యక్తపరుస్తూ, ఆ సభలో విస్తృత ప్రాతినిధ్యం ఉండగలదని, సమైక్యతా, పరస్పరం ప్రయోజనకరమైన సహకారం లక్ష్యంలో అందులో పాల్గొనగలమని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ శాస్త్రి ఇంకా యిలా అన్నారు :— ఆసియా, ఆఫ్రికా దేశాలు సంక్షోభాన్ని, సంఘర్షణలను నివారించాలనే ఆతృతలో ఉన్నందున శాంతిపట్ల ప్రగాఢమైన ఆసక్తిని కలిగి ఉన్నాయి.

తమ తమ స్వాతంత్ర్య పరిరక్షణ అనేది సమాజంగానే వారి ప్రథమలక్ష్యం. తమ అవసరాలకు తగిన రాజకీయ, ఆర్థిక విధానాలను అనుసరించాలని వారు కాంక్షిస్తున్నారు.

ఆసియా, ఆఫ్రికా దేశాల మధ్య సమైక్యతను సాధించాలని వారు అత్యతతో ఉన్నారు. అయితే సమానత్వ ప్రాతిపదికపై ఆదేశాలన్నీ సమకూడితేనే అది సాధ్యమవుతుంది.

ఏ దేశమైనా, ఎంత విస్తీర్ణం, ప్రాధాన్యం కలిగినదైనా తన పెత్తనాన్ని వ్యాపింపచేయడం లేక ఆధిపత్యపూరితంగా ఇతరులతో మెలగడం సాధ్యపడదు. ఆసియా, ఆఫ్రికాలలో తమ పెత్తనాలను నెలకొల్పడానికై జరుగుతున్న యత్నాలు విఫలంకావచ్చును. భారత్‌కు సంబంధించినంతవరకు, ఆసియా, ఆఫ్రికాలలో ప్రపంచమంతటా శాంతి నెలకొనడంమీదే మనం కోరేదేమీలేదు. మనం ఆసియా, ఆఫ్రికా సమైక్యతను కాంక్షించేది, మరేదో దేశానికి వ్యతిరేకశక్తిగా రూపొందడానికికాదు. ప్రపంచ సౌభాగ్యంపైనే అందులో అంతర్భాగమైన ఆసియా, ఆఫ్రికాల భవిష్యం ఆధారపడి ఉన్నది.

ఇటీవల జరిపిన తమ విదేశ పర్యటనగురించి వివరిస్తూ శ్రీ శాస్త్రి యిలా అన్నారు:—

నేను వెళ్ళిన ప్రతిచోట స్నేహ, సహకార పూర్వకమైన స్వాగతం లభించింది. భారత ప్రజలపట్ల ఆ దేశాలలో అపరిమితమైన సుహృద్భావం ఉన్నదనడం నిస్సంశయం.

సంఘర్షణారహిత వాతావరణానికి దారితీసే ధోరణిని అరికట్టడం అన్నదానిగురించి కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి పాజ్ఞులైన అధినాయకులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. శాంతి, సామరస్యాలను పెంపొందించాలని వారంతా భావించారు.

మేము కూడా ఆ అభిప్రాయాలను సమర్థించాము. ఇప్పటికి ఇరవైన్నర దేశాలను పూర్తిగా అందమించినట్లే స్పష్టంగా కోరాము. వలసపాలన అనేది

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీకి శ్రీ సావన్న ఫామా రాక

న్యూఢిల్లీ, జులై 25 : లావోస్ ప్రధాని శ్రీ సావన్నఫామా జులై 26 వ తేదీ సోమవారంనాడు ఇక్కడకు వస్తున్నారు. ఆయన ఒకరోజుపాటు ఇక్కడ వుంటారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌తో లావోస్ సమస్యను గురించి మంతనాలు జరిపిన పిమ్మట శ్రీ సావన్నఫామా స్వదేశానికి తిరిగి వెడుతున్నారు.

"పార్టీలో వుంటూనే పోరాడతాను"

కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేయడం పై మొరార్జీ సమాధానం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జులై 25 :

"కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డు సభ్యత్వాలకు రాజీనామా చేయడం పిరికితనమే కాగలదు. పార్టీలోని లోటుపాట్లతో పార్టీలో వుండే పోరాడతాను' అని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ నిబంధనపై ఎ.ఐ.సి.సి. సమావేశములో మీ అభ్యంతరాన్ని ఎందుకు వెల్లడి చేయలేదని "ఆంధ్రపత్రిక విలేఖరి" ప్రశ్నించగా శ్రీ మొరార్జీ ఇలా అన్నారు :

"ఆ నిబంధనకు ఎందుకు మినహాయింపు ఇవ్వాలనే విషయంపై కాంగ్రెసు కార్యవర్గంలో నా అభ్యంతరాలను లేవనెత్తాను.

"నా అభ్యంతరాలను ప్రోగిచేసినప్పటికీ, కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీబోర్డు సభ్యత్వాలకు రాజీనామా చేయడం పిరికితనమే కాగలదని నన్ను చేసిన విమర్శపై స్పందించేశాను. నేను ఎందుకు రాజీనామా చేయాలి ? అది పిరికితనం కాదా ? నా జీవితమంతా కాంగ్రెసువాదిగానే ఉన్నాను. అసలదాంతం కాంగ్రెసు సిద్ధాంతం కోసం పోరాడేదే నేనిప్పుడు చేస్తున్నది. కాంగ్రెసులోనే ఉండి పోరాడతాను. కాంగ్రెసులోనే ఉండి పోరాడతాను" అని శ్రీ మొరార్జీ వివరించారు.

బ్లాకుస్థాయి కాంగ్రెస్ సంఘాల ఏర్పాటు

నియమావళి సవరణకు ఎ. ఐ. సి. సి. ఆమోదం

బెంగుళూరు, జులై 25: బ్లాకు స్థాయి కాంగ్రెస్ సంఘాలు ఏర్పాటుకు సంబంధించి పార్టీ నియమావళికి సవరణ ప్రతిపాదిస్తూ వచ్చిన ఒక అనధికార తీర్మానాన్ని మాత్రమే నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆమోదించారు.

బ్లాకు కాంగ్రెస్ సంఘాలను 50 మందితో గాక 25 మంది క్రియాశీల సభ్యులతో మాత్రమే ఏర్పాటు చేయాలని శ్రీ బి. ఆర్. కపిలాల (గుజరాత్) తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఎట్టి చర్చలేకుండా ఈ తీర్మానాన్ని ఆమోదించారు.

మరో రెండు అనధికార తీర్మానాలలో ఒక తీర్మానం ప్రతిపాదించిన సభ్యుడు లేనందున దానిపై చర్చ జరగలేదు. గవర్నరు సహకారాన్ని ఏకీకరం చేయాలనే అధికార తీర్మానాన్ని శ్రీ నాథాన్ ధరియా ఉపసంహరించుకున్నారు.

మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కంబర్ గౌడ పంపిన సందేశాన్ని రెండు రోజుల సమావేశం మొదట్లో సభకు చదివి వినిపించారు.

అమెరికన్ విమానం రాకెట్‌చే కూల్చివేత

హనోయ్ సమీపంలో సంఘటన

సైగాన్, జులై 25 : అమెరికా వైమానిక దళానికి చెందిన ఫాంటం ఎఫ్—40 విమానం హనోయ్‌కు 40 మైళ్ళ దూరంలో రాకెట్‌చే కూల్చివేయబడినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

కూలిపోయిన విమానంలోని సిబ్బంది ఇద్దరూ పారాచూట్ ఉపయోగించి భద్రపరచబడుతున్నారు.

రాకెట్ ద్వారా విమానం కూల్చివేయబడిన విషయమే రుజువైనట్లయితే, ఉత్తర వియత్నాంలో అమెరికన్ విమానాన్ని రాకెట్‌లో కూల్చివేయడం ఇదే ప్రథమం కాగలదని పేర్కొన్న బడుతున్నది.

హనోయ్ చుట్టుప్రక్కల పదియోజన రాకెట్ కేంద్రాలు నెలకొల్పుతున్నట్లు కొంత కాలం క్రిందట చెప్పబడింది. ఇటీవల వియత్నాం కేంద్రపు పోడలో రాకెట్లు పట్టినట్లు దృష్టిలోనుంచి వార్తల వల్ల తెలుస్తున్నది.

ఫాంటమ్ ఎఫ్—40 విమానం కూల్చివేయబడినట్లు నేడు వాషింగ్టన్‌లో అధికారులు ధృవీకరించారు. అయితే భూమి మీద నుంచి రాకెట్ ద్వారా కూల్చివేయబడినదా ? అనే విషయాన్ని రక్షణ శాఖ ప్రతినిధి ధృవ పరచలేదు.

గోవా సమస్య

'ఎవరి ఒత్తిడికీ కేంద్రం లొంగలేదు'

విమర్శలకు ప్రధాని జవాబు: అన్నిపక్షాలు ఎన్నికలకు సుముఖంగా ఉన్నట్లు వెల్లడి

బెంగుళూరు, జులై 25 :

ఏకో ఒత్తిడికి లొంగిపోయి గోవా భవిష్యత్తును గురించి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినదన్న వాదం "అభూత కల్పన" అని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో పేర్కొన్నారు.

గోవాలో అనిశ్చిత పరిస్థితి, అస్థిరతా భావం నెలకొని వున్నందువల్ల, గోవా భవిష్యత్తుపై సత్వర నిర్ణయాన్ని తీసుకొనవలసిన అవసరం ఏర్పడినదని ఆయన చెప్పారు.

గోవా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి కొత్తగా ఎన్నికలను జరపడం ఉత్తమమైన మార్గమని గోవా ముఖ్యమంత్రి సూచించగా, దానితో తాను ఏకీభవించానని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వానిగాని, మహారాష్ట్ర ముఖ్య మంత్రిగాని సంప్రదించడం జరుగలేదన్న విషయాన్ని సభ్యులు గమనించాలని ఆయన చెప్పారు. మైసూరును కాదని వ్యవహరించాలని తానెప్పుడూ అనుకోలేదని ఆయన అన్నారు.

కేంద్రం ఒక నిర్ణయాన్ని తీసుకొనేముందు తన వాదాన్ని వినిపించవలసిందిగా మైసూరు ముఖ్యమంత్రిని ఆహ్వానించి వుండేవారమని, ఆయన వాదం వినకుండా నిర్ణయం తీసుకొనాలన్న అదరా బాదరా స్థితిలో తాము లేమని (శ్రీ శాస్త్రి) చెప్పారు.

మైసూరు వాదాన్ని తెలియజేయడానికి అవకాశం యివ్వవలసిందిగా మైసూరు ముఖ్య మంత్రి జులై 12 వ తేదీన పంపిన తంతి జులై 13 వ తేదీ సాయంకాలం 4—30 గంటలకుగాని తనకు చేరలేదని, ఆలోజనే ఢిల్లీలో గోవాపై సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. సమావేశం తర్వాతనే తంతి తమకు అందినదని తాను వెంటనే దానికి జవాబును పంపామని ఆయన అన్నారు.

మైసూరు ప్రభుత్వానికి చెందిన మంత్రి ఒకరు తమను ఢిల్లీలో కలుసుకొనగా ఈ వ్యవహారాన్ని గురించి బెంగుళూరులో తప్పకుండా పరిశీలన జరపగలమని తాను హామీ ఇచ్చానని ఆయన చెప్పారు.

గోవాలోని అనిశ్చిత పరిస్థితిని తొలగించడానికి కొత్తగా ఎన్నికలను నిర్వహించడం మినహా యితర మార్గం లేదన్న విషయాన్ని శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో నొక్కి పేర్కొన్నారు.

గోవాను మహారాష్ట్రంలో విలీనం చేయాలని కోరుతూ ఆ రాష్ట్ర శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించినప్పటినుండి, ఈ కోర్కెను భారత ప్రభుత్వం తన పరిగణనలోనికి తీసుకొనాలని గోవాముఖ్యమంత్రి ఒత్తిడిచేస్తూ వచ్చారని ఆయన చెప్పారు.

గోవా శాసనసభ ఆ తీర్మానాన్ని ఒకే ఓటు మెజారిటీతో ఆమోదించినదని గోవా భవిష్యత్తు విషయమై గోవాలోని ప్రతి పక్షానికి ప్రభుత్వానికి మధ్య, ఇరు వర్గాల మధ్య వివాదం వున్నదన్న విషయం తనకు తెలుసునని, కాని సమస్యను పరిష్కరించడానికి కొత్తగా ఎన్నికలు జరపడం మంచిదని గోవా ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కూడా అంగీకరించారని ఆయన వివరించారు.

మైసూరు ముఖ్యమంత్రి గతరాత్రి చేసిన ఒక ప్రకటనలో గోవాలో ప్రస్తుతపు ప్రతిపత్తిని వీలయినంత వరకు కొనసాగించాలని పేర్కొన్నారని, అదేసమయంలో, ప్రతిపత్తిలో మార్పుసంతీసుకొనిరావడానికి సంకల్పించి నట్లయితే గోవాన్ల అభిప్రాయాలను తెలుసుకొనడానికి కొత్తగా ఎన్నికలు జరగాలని కూడా ఆ ప్రకటనలో సూచించారని ప్రధాని చెప్పారు.

దీనినిబట్టి చూడగా గోవా సమస్యకు సంబంధించిన వారందరూ, కొత్త ఎన్నికల ద్వారాసమస్యపరిష్కారానికి సమ్మతిస్తున్నారన్నది లేటతెల్లమవుతున్నదని ఆయన అన్నారు.

గోవా భవిష్యత్తును గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తన ఢిల్లీ సమావేశంలో తుది నిర్ణయాన్ని తీసుకొనగలదని ఆయన వెల్లడించారు.

మంత్రివర్గ విస్తరణ అనేది ఉంటే....

శాసనసభ సమావేశం తర్వాతేనని ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అనేది ఉంటే, అది శాసనసభ సమావేశం తర్వాతేనని నేడిక్కడ ముఖ్యమంత్రి చెప్పారు.

"మంత్రివర్గ విస్తరణగురించి బెంగుళూరులో ఆలోచించే సావకాశం మాకులేదు. ఇతర విషయాలలో మేము నిమగ్నులమై ఉన్నాము." అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ బెంగుళూరు నుంచి రాజధానికి విమానంలో వచ్చాక తమ బసలో పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులు చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ గురించి బెంగుళూరులో ఏమైనా ప్రస్తావన జరిగిందా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించారు.

అయితే శాసన సభా సమావేశం ఆటవాత జరుగుతుందా అని ఒక విలేఖరి అడుగగా, "ఆ—విస్తరణ అనేదే ఉంటే— అటవాతే ఉండవచ్చు" అని సమాధానం ఇచ్చారు.

బెంగుళూరులో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు శాఖా మంత్రి శ్రీ జలగంరెడ్డి మన రాష్ట్ర సమస్యలను గూర్చి ఆయా మంత్రుల సమావేశంలో చెప్పారనీ, తాము కొంత సేపు పాజ రయ్యామనీ ముఖ్యమంత్రి అన్నారు.

బెంగుళూరు సమావేశం గురించి వారి అభిప్రాయం అడుగగా, ముఖ్యమంత్రి రెండవ సారి కాంగ్రెస్ అధ్యక్షులుగా ఒకేవ్యక్తి ఉండ వచ్చునా అనే సందర్భంలో ప్రతిఘటన రెండు నిమిషాలలో సమ్మతి పొందవచ్చునన్నారు.

త్రిభాషా సూత్రంపై ప్రభుత్వ నిర్ణయం

ఇంతవరకు జరగలేదని బాగ్లా ప్రకటన

కలకత్తా, జులై 25 : విశ్వవిద్యాలయం స్థాయివరకు త్రిభాషా సూత్రాన్ని పరిమితం చేసే విషయంలో కేంద్రప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోలేదని, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా అన్నారు.

పత్రికా విలేఖరుల సమావేశములో అడిగిన ప్రశ్నలకు శ్రీ చాగ్లా సమాధానంచెబుతూ విశ్వవిద్యాలయం స్థాయివరకు హిందీని, ఇంగ్లీషును తప్పనిసరిగా అభ్యసించవలసిన భాషలుగా చేయాలని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినదనీ, అయితే ఈ విషయంలో ప్రభుత్వం ఇంకనుజూ నిర్ణయం తీసుకోలేదనీ, అమలుపరచే తేదీని నిర్ణయించలేదనీ శ్రీ చాగ్లా అన్నారు.

ప్రధానిశ్రీ ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొనడానికి ఈ నెల 22వ తేదీన బెంగుళూరికి వచ్చినప్పుడు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతమిచ్చారు

ఉద్యోగులు కావలెను

S.S.L.C.,H.S.C ,లోపు, పైన డిగ్రీవరకు 18—35 వయస్సు వారు, రు 100/— రు. 120/—పై నెల్లూర్, చిత్తూర్, కడప, ప్రొద్దుటూర్, అనంతపూర్, గుంటకల్, ఆదోని, కర్నూల్‌లకు కావాలి. దరఖాస్తుతో అడ్రస్ వ్రాసిన పోస్టుకవర్‌చేర్చి "వాణిజ్యవిభ గుంటూరు—1 కు 9—8—65 లోగా పంపాలి. పిలువబడేవారికి ఛార్జీ లివ్వబడును.

మద్రాసు స్కూల్ కాజెస్ కోర్సు

దావా నెం, 1094/1965

వాది : రాపిడ్ ఇండస్ట్రీస్.

ప్రతివాది : మె. శ్రీనివాస్ సైకిల్ స్టోర్స్, ప్రొప్రయిటర్.—మహమ్మద్ షఫీక్, వ్యాపారం, మెయిన్ రోడ్, కాకినాడ. సైకిళ్లు వగైరా అమ్మినందుకు రావలసిన రు. 319 ఖర్చులతో వసూలు చేసికొనుటకు దాఖలైన పై దావా 29—7—65 ఉ. 11 గంటలకు IV—సబ్జడ్జి కోర్టులో విచారింపబడును. కే సత్యనారాయణ వాదితరపు అడ్వకేటు. మద్రాసు.

మిలిటరీ ఇంజనీరు సర్వీసెస్

హైదరాబాద్‌నందలి డిఫెన్స్ మెటలర్జికల్ రిసర్చి లేబరేటరీ తాలూకు డొమెస్టిక్ అండ్ టెక్నికల్ యేరియాలో సూయేజ్‌ట్రీట్‌మెంటు ప్లాంటు, సూయేజ్‌లిఫ్ట్ టాంగ్‌పంపులు, సూయేజ్ పంపులు, మరియు పంపు హౌసెస్ డిస్పైన్ పనులకు, మరియు యేర్పాటు చేయు పనులకు సంబంధించిన టెండరు ఫారముల జారీకి 31 జూలై 1965 తేదీవరకు చీఫ్ ఇంజనీరు సదరన్ జోన్, మద్రాస్ 9 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేట్ ఖరీదు : రు. 7.50 లక్షలు.(పనిపూర్తి చేయవలసిన కాలము 14 నెలలు.) ఇతర వివరములకు 24—7—65 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరదమైనది.

DA-2 271 /65

విశాఖపట్టణం పోర్టుట్రస్ట్

టెండరు నోటీసు

"పోర్టు మరియు ఎస్. పి. జెట్టీకి మధ్య వుండు జట్టీకిన్ని, కార్గో ముఖమున గల కన్‌టిన్యువస్ జట్టీకిన్ని పైలు కాస్టింగు చేయు పనులు" చేయుటకై కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములో సీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ పనులకు, మరియు యేర్పాటు చేయు పనులకు సంబంధించిన టెండరు ఫారముల జారీకి 31 జూలై 1965 తేదీవరకు చీఫ్ ఇంజనీరు సదరన్ జోన్, మద్రాస్ 9 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేట్ ఖరీదు : రు. 7.50 లక్షలు.(పనిపూర్తి చేయవలసిన కాలము 14 నెలలు.) ఇతర వివరములకు 24—7—65 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరదమైనది.

DA-2 271 /65

విశాఖపట్టణం పోర్టుట్రస్ట్

టెండరు నోటీసు

"పోర్టు మరియు ఎస్. పి. జెట్టీకి మధ్య వుండు జట్టీకిన్ని, కార్గో ముఖమున గల కన్‌టిన్యువస్ జట్టీకిన్ని పైలు కాస్టింగు చేయు పనులు" చేయుటకై కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములో సీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ పనులకు, మరియు యేర్పాటు చేయు పనులకు సంబంధించిన టెండరు ఫారముల జారీకి 31 జూలై 1965 తేదీవరకు చీఫ్ ఇంజనీరు సదరన్ జోన్, మద్రాస్ 9 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేట్ ఖరీదు : రు. 7.50 లక్షలు.(పనిపూర్తి చేయవలసిన కాలము 14 నెలలు.) ఇతర వివరములకు 24—7—65 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరదమైనది.

DA-2 271 /65



ప్రభుత్వరంగం పరిశ్రమల అధినేతలు ఈ నెల 21వ ఢిల్లీలో సమావేశమై ఎగుమతుల విషయం చర్చించారు. ఆ సమావేశంలో కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ ప్రసంగించారు

సమసమాజంలో న్యాయవాదులు

(నిన్నటి తరువాయి)

న్యాయవాదిపాత్ర, న్యాయస్థానాలలో అతడుచెయ్యవలసినపని,క్లయింటుపట్ల కర్తవ్యం, అత్యున్నతమైన వృత్తిప్రమాణాలు, తగిన కేసులు లేనికారణాన అసంతృప్తులైన న్యాయవాదులు ఆర్థికబాధలకు గురికావటంవంటి సమస్యలన్నీ వ్యాయవాదులు, న్యాయమూర్తులు ఆసక్తిని చూరగొన్నవి. న్యాయవాదులందరకు సంబంధించిన ఒకటి రెండు విషయాలు మాత్రం ముచ్చటిస్తాను. చారిత్రకంగాచూస్తే ప్రప్రథమంగా ఇంగ్లండులో న్యాయవాదులు ఫీజు తీసుకొని పని చెయ్యటానికి సిద్ధపడ్డారు. వారిసేవలు తరచుగా వ్యాజ్యాలలో చిక్కుకొని, న్యాయస్థానాలలోను, మతసంఘాలముందు స్వయంగా హాజరుకావటం ప్రయాసకరమని ఎంచే భాగ్యవంతులయిన భూస్వాములకు చాల ఎలుగా ఉండేవి. కోర్టు వ్యాజ్యాలు ఖర్చుతోకూడినవి కనుక ఈ న్యాయసేవావృత్తి చాలవరకు ఖర్చులు భరించగలిగే భాగ్యవంతులకుమాత్రమే ఉపయోగించేదనేవారు. న్యాయవాదులు డబ్బు ఇవ్వగలిగినవారివైపే మొగ్గుజూపే వారనికూడ అంటుండేవారు. మరి నిజానికి డబ్బు భాగ్యవంతులనుండే ముట్టేది. అమెరికాలోకూడ ఈ అభిప్రాయమే ఉండేది. రాస్కోపౌండ్ చెప్పినట్లు "న్యాయవాద వృత్తికీడన్న అత్యంత ప్రమాదం సంక్షేమ రాజ్యసేవకోసం ఈ వృత్తి సంఘపరమో, సంఘీకృతమో చేయబడే అవకాశం ఉండటమే" వృత్తి సంఘపరం చెయ్యబడాలనే ఆందోళనను న్యాయవాదులు కనిపెట్టిఉంటూ, అలా జరగకుండా జాగ్రత్తవహించాలనికూడ హెచ్చరించాడు. ప్రజాహృదయంలో అటువంటి అభిప్రాయ మేదన్నా ఉంటే దానిని పారద్రోలి, న్యాయవాదవృత్తి ప్రజాసేవకు అంకితమై నట్టిదనీ, జీవనభృతి సంపాదన గౌణమనీ, ఆనుషంగికమనీ తెలియజెప్పవలసి ఉంటుంది. న్యాయవాదవృత్తి ఉత్కృష్టమైనదనీ, 'శాసన పాలన' (రూల్ ఆఫ్ లా) స్థిరంగా ఉండేటట్లు చేసి న్యాయం నెలకొల్పవలసిన బాధ్యత న్యాయవాదికున్నదనీ, అతనికొక స్థానం ఉన్నదనీ పదేపదే చెప్పబడే మాటలు సహజోక్తులే.

ఈమధ్య కేసుల విచారణలో జరుగుతున్న ఆలస్యాన్ని గురించి పార్లమెంటులోను, శాసన సభలలోను తరచుగా చర్చజరుగుతూండటాన్నిబట్టి ప్రజాభిప్రాయం కోర్టులు, జడ్జీలు పనిచేసే తీరువైపు మళ్లింది. నిష్పక్షికమైన, హేతుబద్ధమైన విమర్శ ఉచితమే గాక అభినందింపదగినది. కాని హేతుబుద్ధిపై ఆధారపడని విమర్శ ఉద్దేశపూరితమైనదో, కేవలం వాదంకోసం చేసే విమర్శో అవుతుంది. అటువంటప్పుడు న్యాయమూర్తివర్గం మొత్తంగా ప్రజాగౌరవ, విశ్వాసాలు పోగొట్టుకొనవలసి వస్తుంది. ఎందుకంటే సామాన్యుడు ఈ రెండురకాల విమర్శల తారతమ్యం కనుగొనలేడు. తమపదవి కారణంగా జడ్జీలు బహిరంగంగా చర్చలకు దిగకూడదనే కట్టుబాటు విధించుకోవటంవలన సహేతుకము కాని విమర్శలకు సమాధానమిచ్చే అవకాశం లేదు. అయితే న్యాయవాదులకు ఇటువంటి ఇబ్బంది ఏమీలేదు. న్యాయవాదులు తమను గురించి, న్యాయమూర్తులను గురించి మాట్లాడే సావకాశం ఉన్నది. తమకు సంబంధించి కోర్టులకు చెందిన విషయాలపైఉన్న దురభిప్రాయం పారద్రోలటం, ప్రజాభిప్రాయం రూపొందించి విషయ నిర్ణయం చేసేవారితో సహకరించటం, న్యాయపాలన విధానంలో ఏవన్నా లోటుపాట్లు ఉంటే వాటిని సరిజేయటం, న్యాయవాదుల హక్కూ, కర్తవ్యమూను. మద్రాసు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారు చెప్పినట్లు "కోర్టులలో అవరిష్కృతంగాఉండే కేసులు వ్యసనం, దారిద్ర్యాలవలె చిరకాలంనుండి ఉన్నవే." విచారణలో జరిగే ఆలస్యం విత్కాక్స్ "లీగల్ ఫేసెటి"లోని పాట్యగీతంలో చెప్పింది చక్కగా వర్ణించినట్లే అవుతుంది :

"ధర్మనిర్ణయ మెంతో ఆలస్యం
దాని కెన్నో అడ్డంకులు
ఈ డబ్బుఖర్చు రోజుల్లో
న్యాయస్థానాలకు పోయేవాళ్ల పాట్లు
కుక్కలుకూడా పడవు!"

కేసుల విచారణలో జరిగే ఆలస్యం ఇలా అవహేళన చెయ్యబడుచుంటూన్నే ఈ ఆలస్యం వ్యాజ్యాలను అంటిపెట్టుకొనే జాడ్యంలా గున్నది. అయినా కోర్టులలో అనవసరజాప్యం సహించరానిది. న్యాయనిర్ణయంలో లోపం జరగనంతవరకు కేసులు తొందరగా పరిష్కారం చెయ్యటానికి అవకాశం ఉన్నంత మేరలో త్వరితపరిష్కారం చెయ్యాలి. ఈ విషయంలో న్యాయవాదులు, న్యాయమూర్తులు అందరికంటె ఆసక్తి చూపుతారు.

న్యాయవిచారణలో ముగ్గురు వ్యక్తులకు (ప్రత్యక్షసంబంధం ఉంటుంది— వ్యాజ్యకారుడు (లిటిగంట్), న్యాయవాది, న్యాయమూర్తి. వ్యాజ్యకారులలో వాదులు, ప్రతివాదులు ఉంటారు. కేసు అతీత్వరగా పరిష్కారం కావాలని వాది కోరుకుంటుంటే ప్రతివాది వీలయినంత ఆలస్యం చెయ్యటానికి చూస్తాడు. ఆలస్యానికి ప్రథమ బీజాలోపణ ఇక్కడే జరుగుతుంది. వీలయినంత ఆలస్యం చెయ్యటానికి సర్వయుక్తులు ఉపయోగింపబడతాయి. ఎప్పుడో, ఒకసారి తెలిసో తెలియకో న్యాయవాది ఈ ప్రక్రియలో భాగస్వామి అవుతాడు. క్లయింటు రాలేదనీ, ఫీజు ఇంకా ముట్టలేదనీ, కావలసిన సమాచారం అందలేదనీ, సాక్షులను విలిపించటానికి చర్యలు తీసుకోలేదనీ సాకులు ఏవో దొరుకుతూనే ఉంటాయి. ఇక క్లయింట్లంటే తమ న్యాయవాదికి తీరుబడిలేదనీ, ఆయనకు చాలా కేసులున్నాయనీ, చాలా కోర్టులలో పని ఉన్నదనీ, ప్రస్తుతం ఇక్కడ లేదనీ చెప్పి వాయిదాలు తీసుకుంటారు. ఇటువంటి సందర్భాలలో ఆలస్యాలు జరుగుతుంటాయి. నా అనుభవంలో చూచిం దేమటంటే ప్రభుత్వం కక్షిదారు అయినప్పుడు తప్పక ఆలస్యం జరుగుతుంది. ప్రభుత్వం కాని, ప్రభుత్వోద్యోగులు కాని తమ న్యాయవాదికి సమాచారం అందజెయ్యటానికి, పత్రాలు దాఖలుచెయ్యటానికి, ఇంకా ఎన్నిటికో బోలెడుకాలం తీసుకుంటారు. ఏ కోర్టులో అయినాసరే ప్రభుత్వ న్యాయవాది ఎలాగయినాసరే వాయిదా తీసుకుంటానని చెప్పివచ్చి, తాను ప్రభుత్వానికి రాశాననీ, జవాబుకోసం ఎదురు చూస్తున్నానని చెబుతాడు. ప్రభుత్వశాఖలలో అనుసరించే విధానం ప్రభుత్వం కక్షిదారు అయినప్పుడు విపరీతమైన ఆలస్యం జరుగుతుంది. వాయిదాలు తీసుకొని కేసు విచారణలో మొత్తంమీద జరిగే ఆలస్యానికి తాము కూడ కారణభూతులమనే విషయం ఎవరు ఆలోచించరు. న్యాయవాదులు కావాలని వాయిదాలు తీసుకుంటారని అంటేమాత్రం అసూయ్యత కరంగా భావిస్తారు. ఇటువంటి ఆలస్యాలు సంభవించటానికి వీలుగానే ఉంటుంది మన విధానం. వాదప్రతివాదు (ప్లెయింట్) దాఖలు చెయ్యటంతో వ్యవహారం సమసిపోదు. జవాబు దాఖలుచేసేముందు ప్రతివాది ఎంతో వ్యవహారకాండ నడపించవచ్చును. ఏ యే పత్రాలున్నవో అడగటం, వాటిని పరిశీలించటం, ప్రశ్నలడిగి జవాబులు రాబట్టటం వగైరా జవాబు దాఖలుచేసేముందు నడపించవచ్చును. వాది ఈలోగా అస్తులు జప్తుచేయించటం, సొదాకోసం వారంటు తీసుకోవటం, పత్రాలు, ఖాతా పుస్తకాలు కోర్టుకు రాబట్టటం, రిసీవరు నియామకంవంటి వాటికోసం కావలసిన చర్యలు తీసుకుంటాడు. ఇలా ప్రారంభదశలో జరిగే వ్యవహారం అంతా వ్యాజ్యానికి తప్పని సరిగా ఉండేదే. ఈ తతంగానికి వస్తే చెప్పాలని ఎవరు అనరు. ఎందుకంటే మన తెలివితేటలు ఉపయోగించి, ధర్మబాని కలగకుండ, దీని కంటే కట్టుదిట్టంగాఉండే విధానం కనిపెడితే తప్ప స్వతంత్ర సమాజంలో చిరకాలంవరకు ఉపయోగకారిగాఉన్న ప్రస్తుత విధానం విడనాడలేము.

ఈ ఆలస్యానికి మరొక ప్రముఖ కారణం హైకోర్టులలో రివిజనులు దాఖలుచేసి కేసు విచారణ ఆపుదల ఉత్తర్వులు పొందటం ఒకటి. అటువంటి ఉత్తర్వులు ఇచ్చినప్పుడు న్యాయసంబంధమైన ముఖ్యాంశమో, అధికార పరిధికి సంబంధించిన అంశమో ఉన్నదనీ, తుది తీర్పుమీద అప్పీలులోకంటే తక్కువగనే తగు విధంగా నివారణ చెయ్యటం మంచిదనీ భావించబడుతుంది. ఈ రివిజనులు విచారణకు వచ్చేటప్పటికి రెండేళ్లనుడుతుంది. నా అనుభవంలో కోర్టు నూటికి తొంభై అయిదు రివిజనులు కొట్టివేస్తుంది. రివిజను దాఖలు చేసుకొని, ఆపుదల ఉత్తర్వులు ఇవ్వకపోతే రివిజను నిరుపయోగమై పోయినదని న్యాయవాది కోర్టుకు నివేదిస్తాడు. ఇటువంటి అలస్యం నివారించటానికి ప్రక్రియలో (ప్రసిజర్) ఎట్టిమార్పు తీసుకురావాలనేది ఆలోచించవలసిన విషయం. క్రిందికోర్టులో కేసు నివారణ పూర్తిఅయ్యేసరికి చాల వాయిదాలు కోరటం, ఇవ్వటం జరుగుతుంది. ఈ సందర్భంలోనే జడ్జీ ప్రస్తావన వస్తుంది. వాయిదా లిచ్చే జడ్జీ అంటే అందరకు ఇష్టమే. ఆయన వలన న్యాయవాదులు తమ ఇతర కార్యకలాపాలు చూచుకోవటానికి అవకాశం కలుగుతుంది. అడిగితే వాయిదా లివ్వనిజడ్జీ అంటే అంత ఇష్టం ఉండదు. అటువంటి సందర్భాలలో పట్టువిడుపుల మేలుకలయిక ఉండాలి. ఫలానా న్యాయవాదికి వేర్వేరు కోర్టులలో పని ఉన్నది కనుక వీటికీ మాటికీ వాయిదా లివ్వాలని కోరటం తగదు. పని ఎక్కువగాఉన్న న్యాయవాదులు తమ కార్యభారము తగ్గించుకోవటానికి జూనియర్లకు తర్ఫీదు ఇవ్వాలి. అలా జూనియర్ల సమస్య తీర్చవచ్చును. విచారణలో జరిగే ఆలస్యానికి జడ్జీ స్వయంగా కారణభూతుడు కాడు. కేసు విచారణ నడకమీద శ్రద్ధవహించా, ఉత్తరువులు ఇవ్వటంలో వ్యవహార దృష్టి అవలంబించటం ఆయన కర్తవ్యం. కొలదికాలంక్రిందటే బదిలీ అయిన జడ్జీ పెద్ద పెద్ద కేసులు పరిష్కారం చెయ్యవలసి ఉండవచ్చు. ఆ కేసుల పూర్వచరిత్ర తెలుసుకోవటం ఆయనవిధి. అప్పుడే తగిన ఉత్తరువు లివ్వగలడు. కేసు ఏ దశలో ఉన్నదో కొత్త జడ్జీకి తెలియడుకనుక అటువంటి సందర్భాలలో అడిగితే వాయిదాలు వెంటనే దొరుకుతాయి. పూర్వపు హైదరాబాదురాష్ట్రంలో ఒక జడ్జీ విషయం గుర్తువస్తోంది. ఆయన బదిలీ అయినప్పుడు చాలపైళ్లమీద ఉద్దాలో "పెద్ద అక్షరం 'పే' రాశాడు. కొత్తజడ్జీ వచ్చి ఇదేమిటి, చాలకేసులకు పెద్ద అక్షరం 'పే' ఎర్రపెన్సిలుతోరాసి ఉన్నది, కొన్నిటికిమాత్రం నీలం పెన్సిలుతోరాసి ఉన్నది అని గూహస్తాని అడిగితే "పెద్ద 'పే' ఉంటే బహుశా పేపిదార్ (చాలచిక్కు కేసులు) అనీ, చిన్న 'పే' ఉంటే అంత చిక్కుకేసులు కావనీ చెప్పాడు. కనుక తేలిక కేసులు తాను పరిష్కారంచేసే కష్టమైన పెద్ద కేసులు తన తరువాతవచ్చే జడ్జికి మిగిల్చిపెట్టాడు! కేసు విచారణకు వచ్చినప్పుడు పరిష్కారానికివచ్చే సమయం జడ్జీ ఎంత త్వరగా అర్థం చేసుకోగలడనేదానిమీద ఆధారపడి ఉంటుంది. కేసు అర్థం చేసుకొని ఒక నిర్ణయానికి రావటానికి కొంతమంది జడ్జీలకు ఎక్కువ సేపువడితే కొందరు చురుకుగా ఉండవచ్చు. అలాగే స్పష్టంగా చెప్పే న్యాయవాది ఉంటాడు, కలగాపులగం చేసే న్యాయవాది ఉంటాడు. తక్కువ మాటలలో గట్టిగా చెప్పే న్యాయవాది ఉంటాడు, చాదస్తంగా ఎక్కువ మాటలువాడే న్యాయవాది ఉంటాడు. జడ్జీమీద బాధ్యత పెట్టాలంటే కేసు విచారణ ఆరంభం అయినప్పటినుండి పెట్టవచ్చును. ఆయన అనవసరపు వాయిదాలు తగ్గించవచ్చును. ఇక్కడే గొడవ వస్తుంది. లెక్కకోసం ఇన్ని కేసులు పూర్తిచెయ్యాలని జడ్జీ తొందర పెడుతున్నాడనే భావం న్యాయవాదులకు కలుగవచ్చును. నామట్టుకు నాకు ఈ లెక్కల వ్యవహారం సరిపడదు. బాధ్యత కలిగిన ఏ న్యాయమూర్తీ ఏ న్యాయవాదీ ఇటువంటి భావానికి తావివ్వడు. అయితే న్యాయనిర్ణయస్థాయి తగ్గకుండ పరిష్కారం త్వరితం చెయ్యగలిగితే వాది, ప్రతివాదులు, తీరికలేని న్యాయవాదులు ఎత్తులు సాగటానికి అవకాశం లేకుండా తప్పక త్వరితం చెయ్యవలసిందే. "ఆలస్యంగా లభించే న్యాయం అసలు లభించనట్లే" అనే సూక్తికి మనం భాగస్వాములము కాజాలము.

అప్పీలు కోర్టులలోని జాప్యానికి కారణం కేసు దాఖలుచేసినప్పటినుండి విచారణకు వచ్చేవరకు ఉండే మధ్యదశలలోనే ఉంటుంది. కేసు కాగితాలు అచ్చుకావలసి ఉంటాయి. కక్షిదారు చనిపోతే అతనికి సంబంధించిన వారిపేర్లు రికార్డులో సమోదు చెయ్యటానికి చాలకాలం పడుతుంది. అప్పీళ్ల విచారణ ఎక్కువ ఆలస్యంకాదు. ఇక్కడకూడ వ్యక్తిగత విశేషం ఉంటుంది. కొందరు జడ్జీలు త్వరగా పరిష్కారంచేస్తే కొందరు ఆలస్యంగా పరిష్కరిస్తారు. తొందర తొందరగా వాదం ముగించవలసి వచ్చిందని న్యాయవాదులు ఒక్కొక్కప్పుడు అంటారు. మరీ సుదీర్ఘంగా వాదిస్తున్నప్పటికీ న్యాయవాదులకు అవకాశం ఇస్తున్నారనికూడ ఫిర్యాదు వినవస్తుంది. ఈ వ్యక్తిగతాంశాలు దృష్టిలో పెట్టుకొన్నప్పటికీ వాదదశకు వచ్చినపిదప కేసు ఆలస్యం విచారణ, పరిష్కారాలలో జరిగే జాప్యం మొత్తం జాప్యంలో కడుస్వల్పభాగం అయి ఉంటుంది. ఈ విషయంలో ఆసక్తిఉన్నవారందరు జాప్యం తొలగించటానికి వీలుగా ప్రభుత్వరంగం పరిశ్రమల అధినేతలు ఈ నెల 21వ ఢిల్లీలో సమావేశమై ఎగుమతుల విషయం చర్చించారు. ఆ సమావేశంలో కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ ప్రసంగించారు

శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి

(ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి)

కాని తమ న్యాయవాదికి సమాచారం అందజెయ్యటానికి, పత్రాలు దాఖలుచెయ్యటానికి, ఇంకా ఎన్నిటికో బోలెడుకాలం తీసుకుంటారు. ఏ కోర్టులో అయినాసరే ప్రభుత్వ న్యాయవాది ఎలాగయినాసరే వాయిదా తీసుకుంటానని చెప్పివచ్చి, తాను ప్రభుత్వానికి రాశాననీ, జవాబుకోసం ఎదురు చూస్తున్నానని చెబుతాడు. ప్రభుత్వశాఖలలో అనుసరించే విధానం ప్రభుత్వం కక్షిదారు అయినప్పుడు విపరీతమైన ఆలస్యం జరుగుతుంది. వాయిదాలు తీసుకొని కేసు విచారణలో మొత్తంమీద జరిగే ఆలస్యానికి తాము కూడ కారణభూతులమనే విషయం ఎవరు ఆలోచించరు. న్యాయవాదులు కావాలని వాయిదాలు తీసుకుంటారని అంటేమాత్రం అసూయ్యత కరంగా భావిస్తారు. ఇటువంటి ఆలస్యాలు సంభవించటానికి వీలుగానే ఉంటుంది మన విధానం. వాదప్రతివాది (ప్లెయింట్) దాఖలు చెయ్యటంతో వ్యవహారం సమసిపోదు. జవాబు దాఖలుచేసేముందు ప్రతివాది ఎంతో వ్యవహారకాండ నడపించవచ్చును. ఏ యే పత్రాలున్నవో అడగటం, వాటిని పరిశీలించటం, ప్రశ్నలడిగి జవాబులు రాబట్టటం వగైరా జవాబు దాఖలుచేసేముందు నడపించవచ్చును. వాది ఈలోగా అస్తులు జప్తుచేయించటం, సొదాకోసం వారంటు తీసుకోవటం, పత్రాలు, ఖాతా పుస్తకాలు కోర్టుకు రాబట్టటం, రిసీవరు నియామకంవంటి వాటికోసం కావలసిన చర్యలు తీసుకుంటాడు. ఇలా ప్రారంభదశలో జరిగే వ్యవహారం అంతా వ్యాజ్యానికి తప్పని సరిగా ఉండేదే. ఈ తతంగానికి వస్తే చెప్పాలని ఎవరు అనరు. ఎందుకంటే మన తెలివితేటలు ఉపయోగించి, ధర్మబాని కలగకుండ, దీని కంటే కట్టుదిట్టంగాఉండే విధానం కనిపెడితే తప్ప స్వతంత్ర సమాజంలో చిరకాలంవరకు ఉపయోగకారిగాఉన్న ప్రస్తుత విధానం విడనాడలేము.

ఈ ఆలస్యానికి మరొక ప్రముఖ కారణం హైకోర్టులలో రివిజనులు దాఖలుచేసి కేసు విచారణ ఆపుదల ఉత్తర్వులు పొందటం ఒకటి. అటువంటి ఉత్తర్వులు ఇచ్చినప్పుడు న్యాయసంబంధమైన ముఖ్యాంశమో, అధికార పరిధికి సంబంధించిన అంశమో ఉన్నదనీ, తుది తీర్పుమీద అప్పీలులోకంటే తక్కువగనే తగు విధంగా నివారణ చెయ్యటం మంచిదనీ భావించబడుతుంది. ఈ రివిజనులు విచారణకు వచ్చేటప్పటికి రెండేళ్లనుడుతుంది. నా అనుభవంలో కోర్టు నూటికి తొంభై అయిదు రివిజనులు కొట్టివేస్తుంది. రివిజను దాఖలు చేసుకొని, ఆపుదల ఉత్తర్వులు ఇవ్వకపోతే రివిజను నిరుపయోగమై పోయినదని న్యాయవాది కోర్టుకు నివేదిస్తాడు. ఇటువంటి అలస్యం నివారించటానికి ప్రక్రియలో (ప్రసిజర్) తగిన మార్పుచేసి, కేసుల సత్వర పరిష్కారావకాశాలు యోచించాలి. వ్యవహార కాండలో మార్పువస్తే కేసు ప్రారంభదశలోనే పై కోర్టు లన్నిటికీపోయి అదృష్టం ఎక్కడ ఎలా ఉందో చూద్దాం అనే కోర్టు పక్షులతత్వంవలన కలిగే ఒత్తిడికి న్యాయవాదులు దూరంగా ఉండవచ్చును. నిజానికి ఇది దీర్ఘజాడ్యమే. ఈ విషయాలన్నీ హేతుయుక్తంగా, నిరపేక్షంగా పరిశీలించి సమస్యా పరిష్కారానికి అందరు కృషిచెయ్యాలి.

కేసుల విచారణలో జాప్యంవలెనే జూనియర్ల సమస్యకుకూడ పరిష్కారం లభించలేదు. ప్రధాన న్యాయమూర్తి గౌ. శ్రీ సత్యనారాయణరాజాగారు జూనియర్ల సమస్య అన్ని సమస్యలలోకి పెద్దసమస్య అనీ, న్యాయవాదులలో అధిక సంఖ్యాకులు అసంతృప్తితో ఉంటే మొత్తం న్యాయవ్యవస్థకున్న మంచి పేరు సన్నగిల్లుతుందనీ వక్కాణించారు. న్యాయవ్యవస్థలో ఆసక్తి ఉన్నవారందరు ఈ విషయాన్ని గురించి ఆలోచించి ఆచరణయోగ్యమైన తగుమార్గాలు సూచించాలి. ఈ మధ్య ఎక్కడో చదివాను—రష్యాలో మొదటి ఆరు నెలలో, సంవత్సరమో జూనియరు లాయరుకు ప్రభుత్వం నెలకు 600 రూబుళ్లు ఇస్తుందట. అతడు స్వశక్తిమీద నిలబడగలిగేంతవరకు సామాన్యస్థాయి జీవనం గడపటానికి వీలుగా న్యాయవాదిసంఘం కనీస వేతనం ఇచ్చి, సహాయం చేస్తుందట. దీనితో న్యాయవాదులకు మంచి జీవన ప్రమాణం లభించేటట్లు చూడటం ప్రభుత్వ బాధ్యత ఎంతవరకు అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రభుత్వం ప్రజాక్షేమం లక్ష్యం కనీస వేతనాల చట్టంచేసి, కొన్ని రాష్ట్రాలలో జాతీయ భీమా, వార్ధక్యంలో పింఛను ఏర్పాట్లు చేస్తున్నది. ఇంగ్లండులో జాతీయ ఆరోగ్య పథకంలో వైద్యులుకూడ చేర్చబడ్డారు. కనుక అటువంటిమార్గం ఏదో ఒకటి కనుగొనవలసి ఉన్నది. ఇది సాధ్యము, ఆచరణయోగ్యము అయినట్లయితే న్యాయకళాశాలలో ప్రవేశంపై నిర్బంధాలు విధించవలసి వస్తుంది.

[సశేషం]

రాష్ట్రాల వివాదాల పరిష్కారయంత్రాంగం

పూర్తి అధికారాలు ఉండాలని జగజ్జీవనరాం సూచన

బెంగుళూరు, జూలై 24: రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కరించడానికి ఒక యంత్రాంగం ఏర్పాటు చేయాలనే అఖిలభారత కాంగ్రెసు సంఘం ఎదుట గల తీర్మానంలో యీ యంత్రాంగం వివరాలు పేర్కొనబడని, అయితే యీ యంత్రాంగం సమర్థవంతంగా పని చేసేందుకు వీలుగా తగినన్ని అధికారాలు యివ్వాలని, రాష్ట్రాలమధ్య సామరస్య వాతావరణంపై అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో జరిగిన చర్చకు జవాబు చెబుతూ శ్రీ జగ్జీవనరాం అన్నారు.

రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కరించడానికి ఏర్పడే యంత్రాంగానికి తుది తీర్పు యిచ్చే పూర్తి అధికారం, రాజ్యాంగాన్ని తదనుగుణంగా సవరించే అధికారం ఉండాలి. ఇట్టి యంత్రాంగం ఏర్పాటు చేయటానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచించాలి. దీనికి కావలసిన శాసన బద్ధమైన చర్యల గురించి కూడ ప్రభుత్వం ఆలోచించాలని శ్రీ జగ్జీవన్‌రాం అన్నారు.

ఈ తీర్మానం పై వచ్చిన సవరణల గురించి ఆయన ప్రస్తావించి సవరణలలోని విషయాలు ముఖ్యమే అయినప్పటికీ, యీ తీర్మానంలో పేర్కొన్న విషయాలకు సంబంధం లేకుండా ఉన్నయని అన్నారు. రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు, సరిహద్దులో కొన్ని ప్రాంతాల సర్దుబాట్లు, నదీజలాల పంపిణీ, విద్యుచ్ఛక్తి, సరఫరావంటి విషయాలకే యీ తీర్మానం పరిమితమయి ఉన్నది.

ఆహారక్షేత్ర స్థితి, పెరుగుతున్న ధరల గురించి సభ్యులు ఆందోళన పడటం భాధ్యమే. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రులతో ఏర్పడనున్న ఒక సంఘానికి వదలివేయటం మంచిది. ఆ సంఘమే ఒక జాతీయ ఆహార విధానాన్ని రూపొందించ గలదు. ఆహార మండలాలను రద్దు చేయాలని కోరుతూ సభ్యులు చెప్పిన విషయాలను యీ సంఘం దృష్టిలో ఉంచుకొనగలదని భావించవచ్చు.

గోవా విషయంలో మైసూర్, మహారాష్ట్ర ప్రజలు ఆందోళన చెందటం సహజమే. గోవా విషయం ఒక సమస్య. గోవా భారత దేశంలో కలిసి పోయినప్పుడు దాని భవిష్యత్తు విషయం తగు సమయంలో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఏ రాష్ట్రంలో సయినా సంలీనం చెందాలో అక్కరలేదా అనే విషయం నిర్ణయించాలని తీర్మానించటం జరిగింది. ఈ విషయం పార్లమెంటరీ బోర్డు యిచ్చుడు ఆలోచిస్తున్నది. ఆయా పక్షాలలో సంప్రదించిన పిమ్మట ఒక రాజకీయ నిర్ణయం చేయటం జరుగుతుంది.

దేశముందున్న బృహత్తర కార్యక్రమం గురించి శ్రీ జగ్జీవనరాం సభ్యులకు గుర్తు చేశారు. ఆర్థికవేత్తలు ఆర్థిక సమస్యా పరిష్కారంతో సతమత మవుతున్నారు. ఈ సమస్యలకు వీదో విధంగా పరిష్కారం కనుగొనాలని వారు అనేక విధానాలను పరిశీలిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పరిసమానంగా పంపిణీ చేసినప్పటికీ హెచ్చు తగ్గులు వుంటూనే ఉంటాయి. ఈ హెచ్చు తగ్గులను తొలగించడానికి ప్రణాళికా సంఘం, ప్రభుత్వం తీవ్ర కృషిని చేయాలి.అప్పుడే వివిధ ప్రాంతాలలో గల అసమానత్వం తొలగి పాయ్యే అవకాశం ఉన్నది అని శ్రీ జగ్జీవనరాం అన్నారు.

అటుతరువాత సవరణలన్నింటిని ఉపసంహరించుకొనటం, తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగింది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అంతకుముందు ఈ ప్రసంగంలో ఆహార సమస్యను ప్రస్తావించి, ప్రభుత్వం సాధ్యమైనంత ఎక్కువగా నిల్వలు సేకరించి, చౌకదుకాణాల ద్వారా బట్వాడా చేయించటంగిన్నప్పుడు పరిస్థితి అదుపులోకి వస్తుందని, అన్నారు.

ఆహార మండలాలను విమర్శించినవారికి, ప్రత్యుత్తరమిస్తూ, అదుపులవల్ల, మిగులు రాష్ట్రాలనించి తరుగు రాష్ట్రాలకు ఆహారధాన్యాల రవాణాకు అంతరాయం కలుగలేదనీ, ప్రభుత్వం కోటాలు ఇవ్వటంద్వారా అది కొనసాగుతూనే ఉన్నదనీ, ఆహారమంత్రి వివరం చేశారు. అయితే ఒక ర

పరస్పర చర్చలద్వారా విభేదాల పరిష్కారం

కాంగ్రెస్ నాయకులకు శ్రీ శాస్త్రి సూచన

బెంగుళూరు, జులై 25

రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య పార్టీ స్థాయిలోనే కాకుండా, ప్రభుత్వ స్థాయిలోకూడా కాంగ్రెస్ వాదులమధ్య సమైక్యం అవసరమని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఉద్బోధించారు.

శ్రీ శాస్త్రి నేటి ఉదయం ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రాలు తమ విభేదాలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని, అలా చేయలేని పక్షంలో కేంద్రం సహాయాన్ని కోరదగునని చెప్పారు.

పన్నెక్యాంపస్‌లోని ఎ. ఐ. సి. సి. సభలో ఆమోదించిన తీర్మానాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రభుత్వం విషయంలో నైనా, సంస్థ విషయంలోనైనా సమైక్యం అనేది అత్యవసరమని అన్నారు.

నీరు, విద్యుచ్ఛక్తి సరిహద్దులు మొదలైన వాటిపై రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదాలు వుండవుండవచ్చునని ఆయన పేర్కొన్నారు.

"పెక్కు రాష్ట్రాలు వున్న మన దేశం వంటి విశాల దేశంలో ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి వివాదాలకు కారణభూతం కాగల సమస్యలు ఉత్పన్నం కాగలవని నేను గ్రహించగలిగాను. అయినప్పటికి వ్యవసాయి, పారిశ్రామిక రంగాలలోను, సాంఘిక సేవా రంగంలోను ప్రతి రాష్ట్రం గణనీయమైన పురోగతిని సాధించినప్పుడు విషయాన్ని తిరస్కరించలేము. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికంటే ఎక్కువ పరిశ్రమలు వుండవచ్చును. ఇది సాధ్యం కూడా. అంతమాత్రాన ఇతర రాష్ట్రాలు బహుముఖంగా పురోగతి చెందడానికి ఇది ఎలాంటి అడ్డంకి కాబోదు."

ప్రతి ఒక్క రాష్ట్రంలో దాదాపు సమాన సంఖ్యలో లేదా ఒకే రకమైన పరిశ్రమలు వుండడం అవసరమా కాదని, సాధ్యమూ కాదని ఆయన స్పష్టం చేశారు.

ప్రతిరాష్ట్రంలోను నీటియుపయోగానికు సమానమైన అభివృద్ధిని సాధించడానికి పీలుగా దగు శ్రద్ధను తీసుకొనవలసి వుందని మాత్రం తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

"ఇతరులకంటే మనం, కాంగ్రెస్ వాదులు గాను, ప్రభుత్వంలోని సభ్యులుగాను మన బాధ్యతను గుర్తించవలసివుంది. విస్తృత బాధ్యతాయుతమైన హోదాలో వున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల నాయకులు ఈ విషయాన్ని గుర్తించగలగాలి.

"ప్రభుత్వ స్థాయిలో తమ మధ్య అభిప్రాయభేదాలు వున్న రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకచోట సమావేశమై పరస్పర మంతనాలు ద్వారా వాటిని పరిష్కరించుకోడానికి ఎందుకు ప్రయత్నించకూడదు. ? ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థలో రాష్ట్రాల మధ్య కీలియమైనవి వరకు సర్దుబాటు పోయే ధోరణి వుండాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా, ప్రభుత్వంలోని బాధ్యతగల అధికారులుగా మనం యిలా సర్దుబాటుచేయే ధోరణిని ప్రదర్శించడం ఎంతో అవసరం" అని ప్రధాని రాక్కి చెప్పారు.

వివాదాలను తమలో తామే పరిష్కరించుకొనడాన్ని ముఖ్యమంత్రులు ఒక ముఖ్య సూత్రంగా పెట్టుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

"ఏ. ఐ. సి. సి. ఈ మేరకు ఆమోదించిన తీర్మానం సకారమైనదిగా వున్నది." అని శ్రీ శాస్త్రి చెప్పారు.

"ముఖ్యమంత్రులు ఒక అంగీకారానికి రాలేని పరిస్థితులు ఏర్పడడానికిగాను అవకాశ లేక పోలేదు. అయితే రాష్ట్రాల మధ్య వివాదాలను గురించి విస్తృతంగా ప్రచారం జరగడం దురదృష్టకరం. దానితో పరిస్థితులు మరీ అధ్వాన్నంగా వున్నాయని ప్రజలు అనుకొనేందవకు ఆ ప్రచారం జరుగుతోంది. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు సంబంధించినంతవరకు అనవసరమైన ప్రచారం జరగకుండా చూడడం, గందరగోళ పరిస్థితి ఏర్పడకుండా చూడడం అవసరం.

"రాష్ట్రాల మధ్య వివాదాలను పేరొక స్థాయిలో పరిష్కరించాలని మేము భావించాము. రాష్ట్రాల మధ్య పరిష్కారం సాధ్యంకాని పక్షంలో ఆ వివాదాలను పరిశీలించడానికి ఇతర యంత్రాంగం తప్పక వుండాలి. ఈ యంత్రాంగం ఏర్పడినట్లయితే వివాదాలను తప్పకుండా పరిష్కరించుకొనగలమని నేను అనుకొంటున్నాను.

"రాష్ట్రాలమధ్య వివాదాలను పరిష్కరించుకొనడానికి యంత్రాంగం ఏర్పాటు చేసే సందర్భంలో ఇతర దేశాలలో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించాలి సుంచి.

"భారత ప్రభుత్వం ఈ విషయాన్ని లోతుగా కృషిచేసి, రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి ఏది ఉత్తమమైన యంత్రాంగమో కనుగొనాలి.

కాంగ్రెస్ సంస్థలోని సభ్యుల మధ్యగల విభేదాలను గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావిస్తూ, గాంధీజీ కాలంలో కూడా అన్ని స్థాయిలోను విభేదాలు వుండేవి. అయితే వల్ల, ఉద్యమం మాత్రం సంస్థలో ఏమాత్రం అడ్డంకి లేని దాను చెప్పలేనని, కాని సంస్థ పేరు, ప్రజ్ఞాయుతంగా వెడగోట్టే విధంగా ఆ విభేదాలు పెట్టు పెరిగాయని ఆయన చెప్పారు.

తన సొంత రాష్ట్రంలోనే విభేదాలు తాను పరిష్కరించలేక పోయాను విషయాన్ని ఆయన అంగీకరించారు.

కాంగ్రెసువాదులు పరస్పర అనుమానాలు మరిచి దాలను పరిష్కరించు కోవాలని, అలా చేయలేని పోచ పక్షంలో సంస్థనుండి వారిని నివేదించాలని ఆయన సూచించారు.

పార్టీలు ఎన్నికలు రావలసుండుటవల్ల



ప్రధాని శాస్త్రి ఈ నెల 19 వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్యమండలి ప్రత్యేక సమావేశాలను ప్రారంభించారు

'మీ సహాయం ఇచ్చే అవసరం రాలేదు' : మొరార్జీ

(1 వ పేజీ తరువాయి)

యోజనకోసం తీసుకువచ్చిన తీర్మానం కాదు."

చలిగారి వీధిలోనా ఉండరాదని మొరార్జీని కొన్ని సందర్భాలలో హెచ్చరించడం జరిగింది. ఆయన మొండి పట్టు పట్టారని కొంత మంది అనుకున్నారు.

"నేను ఈ విషయంలో కూడా మొండి పట్టుదల కలవాడినిగానే కనిపించవచ్చు. అయితే నేను నా గొంతును సరిపెసుకోలేను. నేను నా అభిప్రాయాలను వెల్లడించకుండ ఉండలేకపోయేను. నేను అలాచేసినట్లయితే ఎక్కువ హాని చేసిన వాడిని అవుతాను."

తాను కాంగ్రెస్ కార్యవర్గంలో ప్రముఖ సభ్యుడనని చెప్పినట్లయితే అది అవివేకం కాదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం ఆ ప్రముఖ సభ్యుడికి పలుకుబడిలేదని శ్రీ మొరార్జీ అన్నారు.

ఇప్పుడు జరుగుతున్న కొన్ని విషయాలపై నేను ఎలాంటి ప్రభావాన్ని చూపలేక పోయాను.

హైదరాబాద్ తీర్మానాన్ని ఎంతో వివరంగా చర్చలు జరిపిన మీటు, గత ఏడు ఏళ్లుగా ఆలోచించిన మీటు, ఆమోదించడం జరిగింది.

"నేను ఎలాంటి వివాదాలను తీసుకురాదలచేదు. నేను అలా చేసినట్లయితే ప్రజలకు నేనేదో చెప్పడానికి ప్రయత్నించినవిలంటారు. అలా చెప్పడానికి ప్రయత్నించడం నా అభిమతం కాదు.

నేను నా సహ ప్రతినిధులకు మాత్రమే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతివారు తాము చెప్పి దల్చుకున్నదేదో చెప్పవచ్చు.

తనను సమర్థించ వలసిందిగా తాను ఎవరినీ కోరనని ఆయన అన్నారు. తాను సరైన పంథాలో ఉన్నట్లుగా ఎవరైనా భావిస్తే, వారు తనను సమర్థించవచ్చునని ఆయన చెప్పారు.

హైదరాబాద్ తీర్మానాన్ని తాను అప్పట్లో ఎలా వ్యతిరేకించినదీ— ఆ విషయాన్ని శ్రీ దేశాయ్ వెల్లడించారు. హైదరాబాద్ తీర్మానంలాంటి అలుంకం అనేది ఒకటి ఉండరాదని తాను అప్పుడు అభిప్రాయపడ్డానని ఆయన అన్నారు.

ఈ తీర్మానానికి సంబంధించి కలుగజేయడానికి ఏమీ మిగలలేదని తాను అనుకుంటున్నానని శ్రీ మొరార్జీ అన్నారు. పత్రికలలో శ్రీ కామరాజ పరోక్షంగా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి అనుకూలంగా వార్తలు వచ్చుతున్నాయి అని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఒక్క వ్యక్తి విషయంలో— ఆ వ్యక్తి చాలా గొప్పవాడైనప్పటికీ మినహాయింపు నివ్వడం నా దృష్టిలో ప్రజాస్వామ్యాన్ని కాలదన్నడమే అవుతుంది.

ఎలాంటి మినహాయింపైనా జరగవలసి ఉంటే, అది శ్రీ డి. సంజీవయ్య విషయంలోనే జరిగి ఉండ వలసింది. ఆయన ఏ జాతీయ సభలోను ప్రసంగించలేదు.

ఒక విషయంలో మినహాయింపును ఇచ్చి మరొక విషయంలో ఇవ్వక పోవడానికి మీకేం హక్కుంది ?—అని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు. ఇది సమానావకాశ సూత్రాన్ని రాగలదేమో.

కార్యవర్గం ప్రస్తుతం కావాలంటున్న అధికారాన్ని ఇవ్వడం ప్రమాదకరం.

ఈ అధికారాన్ని ఇచ్చినట్లయితే, ఇది సంస్థను బలహీన పరుచుతుంది.

కాంగ్రెస్‌ను ఏ రకంగానైనా బలహీన పరచేకన్నా తాను మరణాన్నే కోరుకుంటానని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

"మీరు నాతో ఏకీభవించినట్లయితే, ఈ తీర్మానాన్ని త్రోసి పుచ్చడమే మీ బాధ్యతగా దీనిని భావించండి—" అని శ్రీ దేశాయ్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాని ప్రసంగం

ఈ తీర్మానంపై ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ వోటింగు కోసం పట్టుబట్టవలదని సభ్యులను కోరారు.

కార్యవర్గంలో ఈ విషయంపై చర్చ జరిగిన మాట వాస్తవమే. అప్పుడు ఈ తీర్మానాన్ని శ్రీ మొరార్జీదేశాయ్ వ్యతిరేకించారు. ఆయన తన అభిప్రాయాన్ని స్పష్టంగా, నిర్మొహమాటంగా తెలియజేశారు. అయినప్పటికీ వోటింగ్ కోసం పట్టుబట్టవలదనినేను ఆయనను కోరుతున్నాను. అట్లాగే ఈ తీర్మానంపై సవరణలు ప్రతిపాదించువారుకూడ తమ సవరణలు ఉపసంహరించుకోవాలని నా కోరిక.

1958లో చేసిన తీర్మానానికి అత్యవసర పరిస్థితులలో తగిన మార్పులు చేయటానికి మాత్రమే ఈ తీర్మానంలను కార్యవర్గానికి అధికారం అభిస్తుంది. దీనిలో ప్రజాస్వామ్య వ్యతిరేకత ఏముంది ? శ్రీ మొరార్జీదేశాయ్ కార్యవర్గంలో సభ్యుడు. కార్యవర్గంలో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు ఆయన తనకు ఇష్టమైన వైఖరిని అవలంబించవచ్చు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం సంస్థలో అత్యున్నతస్థానం గలది. దానినుండే కార్యవర్గానికి బలం చేకూరుతున్నది. ఏ విషయాన్నయినా ఇక్కడ మార్పు చేసుకోవచ్చు అని ప్రధాని అన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

పెకింగ్‌లో జనరల్ నెవిన్

పెకింగ్, జులై 25—బర్మా నిష్క్రమ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ చైనాలో అధికార పూర్వకంగా వర్యటించే నిమిత్తం నిన్న ఇక్కడ వచ్చారు.

చైనా ప్రభుత్వాధినేత లీషావ్‌చీ, ప్రధాని చౌ ఎన్—లైలు ఆయనకు స్వాగత మిచ్చారు. జనరల్ నెవిన్ నిన్న ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆయన చైనాలో వారంరోజులపాటు వుండగలరని భావిస్తున్నారు.

జనరల్ నెవిన్ గౌరవార్థం నిన్న రాత్రి ఏర్పాటు చేయబడిన విందులో లీషావ్‌చీ మాట్లాడుతూ, వియత్నాం సమస్యను పరిష్కరించాలనుకొంటే, వియత్నాం ప్రజల అభిప్రాయాలను గౌరవించవలసి వున్నదని అన్నారు.

జైలులో గోపాలన్ నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, జులై 25 : ఇక్కడి టిహార్ సెంట్రల్ జైలులో దేశరక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలో ఉన్న శ్రీ ఎ.కె. గోపాలన్, తదితర అతివాద కమ్యూనిస్టు నాయకులు సదుముగ్గురు 24 గంటలపాటు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారని ఢిల్లీ కమ్యూనిస్టు పార్టీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ శ్రీరామ్ అన్నారు.

రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసిన వారికి సౌకర్యాలు హెచ్చించాలని కోరుతూ ఈ నాయకులు నిరాహారదీక్షకు ఉపక్రమించారని ఆయన తెలియజేశారు. అయితే ఈ విషయం నిజమో అబద్ధమో చెప్పటానికి జైలు అధికారులు నిరాకరించారు.

శ్రీ గోపాలన్ తదితరులు పెట్టుకున్న బెయిలు దరఖాస్తుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాబోతున్నది. ఈ దరఖాస్తు సందర్భంగా గతవారం వీరిని ఇక్కడికి తరలించారు.

—:o:—

వరిపంట పోటీలో ఆంధ్ర రైతుకు బహుమతి

న్యూఢిల్లీ, జులై 25 : 1964—65 సంవత్సరం ఖరీఫ్‌పంట కాలానికి వరిపంట ఉత్పత్తి పోటీలలో మహారాష్ట్రులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతుకు తృతీయబహుమతి లభించాయి.

కర్నూలుజిల్లా యెమ్మిగనూరుకు చెందిన శ్రీ జె. నబీసాహెబ్ ఎకరానికి 2125 కిలో గ్రాములపంట పండించినందుకు తృతీయ బహుమతి లభించింది.

నాలుగు రాష్ట్రాలకు చెందిన 8 మంది ఈ పోటీలో పాల్గొన్నారు.

రాష్ట్ర శాసనసభల వర్షాకాల సమావేశాలు

—నేటి నుంచి ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 25 : రేపు ప్రారంభం కాబోయే ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశం "బ్రహ్మానందరెడ్డి సమావేశం"గా చరిత్రలో చిరస్థాయిగా నిల్చి పోతుందని ఇక్కడి అందరూ భావిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

తరువాత వచ్చిన ఎన్నిక దరఖాస్తు కొట్టివేయబడటంతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇతోధిక ఆత్మవిశ్వాసంతో శాసన సభా సమావేశాలలో పాల్గొన గలరు. ప్రాంతీయ అసమానత్వం తొలగించటంలో కేంద్రం ఎట్టి శ్రద్ధ వహించటం లేదని ఆయన పదేపదే చేసిన విమర్శలు ఎట్టకేలకు కేంద్రం ఆలోచించి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు దాదాపుగా అంగీకరించింది.

గత కొన్ని నెలలుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రతిభకు విదర్భంగా కొన్ని ఘన విజయాలు సాధించారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా గోదావరిపై రైలు రోడ్డు వంతెన అవసరతను గూర్చి కేంద్రానికి నచ్చ చెప్పి ఒప్పించారు. రామగుండంలో 200 మెగావాట్ల విద్యుత్కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థకు శ్రీ ధర్మతేజకు ఒడంబడిక కుదరటానికి ముఖ్యమంత్రి కార్యదీక్షే కారణం.

ఆయన సాధించిన ఘనవిజయాల విషయం ఇట్లావుండగా పలువురు ఆశించినంతగా పరిపాలనలో ఆయన విశేష ఫలితాలు సాధించలేక పోయారని పరిశీలకులు భావిస్తున్నారు. దీనికి కేవలం శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక్కరే కారణం కాకపోవచ్చు. ఇప్పుడున్న సమస్యలు అతిక్లిష్టమైనవి. ప్రజల ఆశాభావం మరీ హెచ్చుగా ఉండటం చేత ఆయన చేస్తున్న ప్రయత్నానికి కొంత గుర్తింపు తక్కువయినదేమోనని చెప్పవచ్చు. సీనియర్ కాంగ్రెసు వాదిగా, పరిపాలనలో అనుభవం గల వ్యక్తిగా, పరిపాలనలో గల లోపాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసే యంత్రాంగాన్ని చక్కబరుస్తారని అందరూ ఆశించారు. ఈ విషయంలో ఆయన తమ కర్తవ్యాన్ని నిర్వహించారని శ్రీ బ్రహ్మానందరెడ్డిని గుడ్డిగా సమర్థించే వ్యక్తి కూడ అనలేడు. పరిపాలనలో ఆయన కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా పూర్తిగా మార్పులు రీసుకు రాలేక పోయారు.

ఈ వర్షాకాల శాసనసభా సమావేశంలో కొన్ని ముఖ్యమైన శాసనాలు ఆమోదింపబడవచ్చును. వీటిలో మూడు విశ్వవిద్యాలయాల చట్టాలను తేరగిన సవరణలు కూడ ఉన్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇటీవల ఏర్పడిన పరిణామం దృష్ట్యా మూడు విశ్వవిద్యాలయాల చట్టాలను సవరణలు తేవటం అని ముఖ్య మయినది. ఆంధ్ర విశ్వవిద్యాలయ విషయాలను విచారణ జరుపవలసిందిగా హైకోర్టు న్యాయమూర్తిని ఒకరిని నియమించటం కూడ జరిగింది.

నిత్య ఆవసరాలయిన ఆహారం, వస్త్రం, నివాసం వంటి వాటి లోటుపాటు సాధారణ పౌరుడు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తేవటానికి ప్రధాన సభ్యులు ఈ సమావేశంలో గట్టి ప్రయత్నం చేయగలరు. ఆ రీత్యా ఈ సమావేశ కాలం ప్రభుత్వానికి గడ్డు కాలమేనని చెప్పవచ్చు. సాధారణ పౌరుని కష్టాలు తీర్చటానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకోవాలని ప్రజలన్న సభ్యులు పట్టుబట్టి గలరు. కిరసనాయిలు కడుపుకు తగ్గించడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకొన్నా, ఇంత వరకు పరిస్థితి మెరుగు కానేలేదు. గ్రామాలలో ఎరువుల కొరతవలన వ్యవసాయదారులు ఆందోళన పడుతున్నారు.

తమ కరువుభత్యాన్ని పెంచాలని, జీవన ప్రమాణ సూచికలో దానిని ముడి పెట్టాలని ప్రభుత్వోద్యోగులు కోరుతున్న కోరిక విషయంలో ఒక నిర్ణయం తీసుకోనకుండ తాత్సారం చేయటం వలన ఉద్యోగుల ఆందోళన ఎక్కువవుతున్నది. జూలై 29వ తేదీన ఎన్. జి. వోలు శాసన సభ ఎదుట ఒక బ్రహ్మాండమైన ప్రదర్శనను చేయబోతున్నారు. అప్పుడు ఒక పెద్ద అర్జీని శాసన సభాసభికి అందజేస్తారు.

ఇది ఇట్లా ఉండగా పారిశ్రామిక కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నది. ఇదివరకు వాగ్దానం చేసినట్లుగా 300 మంది కార్మికులు గల చోట్లలో చౌక దుకాణాలు ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయింది.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం గురించి స్పష్టంగా ప్రకటించ వలసిందిగా అన్ని వర్గాలవారు ప్రభుత్వంపై ఒత్తిడి తేవచ్చునని అనుకొంటున్నారు. విదేశీ మారకంలో గడ్డు స్థితివలన ఈ ప్రాజెక్టుల పని నత్త నడకలో సాగుతున్నది.

ఇవన్నీ బేరీజువేసి చూస్తే శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి సాధిస్తున్నదనే అభిప్రాయాన్ని ఈ వర్షాకాల శాసన సభ సమావేశంలో సంపూర్ణ సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేయగలరనే చెప్పవచ్చు.

మద్రాసు, జులై 25 : మద్రాసుజిల్లా కలెక్టరాఫ్‌తంగా బల్లారికెక్టర్ ప్రకటించారు.

ప్రజారోగ్యచట్టానుసారం నివారణచర్యలు గైకొనవలసిందిగా నగర కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

(3 వ కాలం తరువాయి)

ప్రసంగిస్తూ గత మూడు సంవత్సరాలుగా జరిగిన ఆందోళన, సమ్మెలు గురించి సమీక్షించారు. పారిశ్రామిక కార్మికులు, పారిశ్రామికేతర కార్మికుల మధ్యగల వ్యత్యాసాలను తొలగించాలని ఆయన అన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు ఆగస్టు 10వ తేదీ అఖిలభారత రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుపనున్నట్లు శ్రీ గోవిందాచారి ప్రకటించారు.

సర్వశ్రీ పి. వీరాస్వామి, కె. వెంకటేశ్వరరావు, బి. అప్పయ్యశాస్త్రి, ధర్మలింగాచారి గారలు ప్రసంగించారు. అంతకుముందు పూర్వాహ్నం పేటలోని సంఘ కార్యాలయం నుంచి సీతాబర్గము పర్క్‌షాపువద్ద సభాస్థలికి నాయకులను వూరేగింపులో తీసుకువెళ్లారు.

కార్యదర్శి శ్రీ కె. జ్వాలాసింగ్ నివేదిక సమర్పించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. వచ్చే సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సర్వశ్రీ ఎం. గోవిందాచారి (అధ్యక్షుడు) పి. లక్ష్మయ్య, కె. నాగభూషణం (ఉపాధ్యక్షులు), జగ్జీవన్‌రామ్ (ప్రధాన కార్యదర్శి) కె. జ్వాలాసింగ్, (సహాయక కార్యదర్శి) ఎన్. దేవదాసు, కె. రామకృష్ణ (సహాయ కార్యదర్శులు), టి. సుబ్బారావు (కోశాధికారి).

రిజిస్టర్డు చిత్రకూటకొండమూలిక

12—8—65 పూర్ణిమ నాడు పాలపాయసం (క్షీరంతో) రిసికుంచేఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, వూపిరాడనపోవడం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager. Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot, U.P

నేషనల్ ట్రాన్సిస్టర్

జపాన్‌చే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగనలుకుతుంది. అన్నిభాగములు గ్యారంటీ ... రేడియో రీ. మీ ఇష్టప్రకారం ఎక్కడనైనా సంగీతం వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి సిద్ధంగా వంసబడును. అనువైనది, అందమైనది, తేలికైనది. గార్జిసెల్సుతో పనిచేయును. 3సం. గ్యారంటీ. డిలక్స్‌నెం. TR 45 వెం: రు 68/- పి.పి.సి. చార్జీలు రు. 6 లెదర్ కేసు రు. 7.
INDOJAP ARTS (A M 68)
Beat No: 13, Aligarh.

హోమియోపతి

హోమియోపతిక్ మరియు బయోకెమిక్ ఔషధములు—ఇన్‌జెక్షనులు, టింక్చర్లు మరియు గ్లోబ్యూల్సులో గలవియు మరియు పేపెంటు మందులన్నియు సరసమైన ధరలలో మొత్తముగాను, చిల్లరగాను లభించును.
మా "బహోలా" బ్రాండ్ హోమియోపతిక్ మరియు యితర మందులు ఇండియా మార్కెట్టులో మిక్కిలి శ్రేష్ఠమైనవి.
మా కాటలాగునకై వ్రాయండి, హోమియోపతి వైద్యులకందరకు ఉచితముగా పంపుచున్నాము.
INDIAN INSTITUTE OF HOMEOPATHS
6. Stigers street, Madras-1

కళావాణి

సరికొత్త సినిమా మాసపత్రిక
ఆగస్టు 15 విడుదల
కళాకారుల రచనలతో. చిత్రవిచిత్ర బొమ్మలతో 15"/10" సైజులో వెం: 25 పై. ఏజెంట్లు కావలెను ఆర్డర్లకు వెంటనే వ్రాయండి. కమీషను 25% అడ్వాన్సు పంపవలెను
సి. గోపాలకృష్ణ,
S. V. T. College,
34, పాండీబజార్ — మద్రాసు—17.

తులసూరిణ



పరిణామ శూలలకు (లేక) కడుపు నొప్పులకు ప్రఖ్యాతి గాంచిన ఔషధము. వ్యాధి లక్షణములు : గర్భగోళములోను, పొన్నముక యందును భరింపరాని నొప్పి, గుండె భాగములో నొప్పితో కూడుకొన్న మంట—పేగులు అరచుట—కడుపు ఉబ్బసము—పుల్లతేపులు—వెక్కిళ్ళు వాంతులు మలబద్ధకము—అన్నము జీర్ణము కాకపోవుట ఈ లక్షణములుండును. పై వ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచియున్నప్పటికీ, ఎంత పాడా ఉప్పు సేవించియున్నప్పటికీ, ఏ వయస్సులోయున్నప్పటికీ బాగు అగును. ఆపరేషన్ అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/—లు ముందుగా రు. 5లు అడ్వాన్సు పంపవలయును.
పి. సుబ్రమణ్యం
అనుభవ వైద్యశాల,
లక్ష్మీపురం, నెల్లూరు—2. పోన్ : 71
స్టాకిస్టు :
ఎం. ఆర్. వివేకానంద,
32, అన్నాపిళ్ళవీధి, మద్రాసు—1.

సిబ్బందికి సంతృప్తి కలిగిస్తేనే రైల్వే పరిశ్రమలో శాంతి

దత్తోపంత్ ప్రకటన

విజయవాడ, జులై 25 : 1965 సంవత్సరం ఆగస్టు నాటికి రైల్వే ఉద్యోగుల ఫెడరేషన్ మహాసభ జరగగలదని భారతీయ మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తోపంత్ ఠేంగ్డే ఈ సాయంకాలం దుర్గాభవనంలో జరిగిన సత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు. దేశరక్షణ ప్రధానంగా ప్రజలందరిని కలవరపరుస్తున్న ఈ సమయంలో పారిశ్రామిక శాంతి ఏర్పడటం అవసరమని, అందుకు ఉద్యోగులు దేశక్షేమం కోసం త్యాగం చేయటానికి సిద్ధంగానే ఉన్నారు. అయితే పెద్ద పదవులలో ఉన్న అధికారులుకూడ త్యాగం ప్రదర్శించాలి అన్నారు. రైల్వే పరిశ్రమలో పారిశ్రామిక శాంతి ఏర్పడటంటే 12 లక్షలమంది రైల్వే ఉద్యోగులు సంతృప్తి కలిగించటం అవసరమన్నారు. రైల్వే పరిపాలన నిజమైన స్వతంత్ర సంస్థగా రూపొందాలన్నారు. జీవనభృతి సంస్థను ఉద్ధరించి, అది స్వతంత్ర సంస్థే అయినా, దాని పరిపాలనా యంత్రాంగం దాన్ని స్వతంత్రంగా వ్యవహరించటంలేదు అన్నారు. ఉద్యోగుల శ్రేయస్సు, ప్రయాణికుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని రైల్వే పరిపాలన సాగాలి అన్నారు.

పారిశ్రామిక తగాదా చట్టాన్ని రైల్వే రంగానికి విస్తరిస్తున్నారని, రైల్వే ఉద్యోగులుకూడ పారిశ్రామిక తగాదా చట్టం క్రింద చేర్చాలి అని సూచించారు. రైల్వే పరిశ్రమ పోటీని పరిశ్రమ కాబట్టి బోనస్ సౌకర్యం రైల్వే ఉద్యోగులకు ఇవ్వటం లేదని, ప్రభుత్వ గుత్తాధికారంగల రైల్వే పరిశ్రమకూడా బోనస్ ఎడ్డతి వర్తింపచేయాలి అని సూచించారు. వివిధ జోన్లలో ఉన్న విభిన్న తరగతుల హోదాలు, జీతాలు, సేవా పరిస్థితులు అంతా ఒక ఎడ్డతిలో ఉండాలన్నారు.

అంతకుముందు విజయవాడ రైల్వే వెల్ఫేర్ సిబ్బంది కౌన్సిల్ సభలో శ్రీ దత్తోపంత్ ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ కె.ఎస్.ఆర్. శాస్త్రి ఒక విశదపరిచారు. కార్యదర్శి శ్రీ పి.వి.ఎల్.ఎన్. శర్మ వందన సమర్పణచేశారు. దక్షిణ రైల్వే వైస్‌గ్రాడ్యుయేట్ ఆఫీసర్స్ ఒక విజ్ఞప్తిని సమర్పించారు. అధ్యక్షులు శ్రీ పి. మల్లయ్య సమాధానం చెప్పారు. కార్యదర్శి శ్రీ కె. లాంబర్టు శాస్త్రి వందన సమర్పణచేశారు.

ఈ రెండు సభలలోను శ్రీ దత్తోపంత్ ప్రసంగిస్తూ కోరికలు ఎంత న్యాయమైనవైనా ప్రజాస్వామ్యంలో ఎక్కువ ప్రచారం జరిగిలేస్తే ప్రభుత్వ దృష్టికి రావు, ప్రజా ప్రతినిధులుకూడ శాసనసభలలో గట్టిగా వాదించటానికి వీలుంటదని, అందువల్ల యూనియన్లకు బలం చేకూర్చి ప్రజా ప్రతినిధులకు చేయూత నివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

—:o:—

కార్మిక సంఘాలలో రాజకీయపక్షాల జోక్యం

సీతానగరం సభలో శ్రీ ఎస్ బి. గిరి విమర్శ

విజయవాడ, జులై 25 : రాజకీయపార్టీలు కార్మిక సంఘాలను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొనడం దురదృష్టకరమని రాష్ట్ర హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ ఎస్.బి. గిరి నేడు పేర్కొన్నారు. సీతానగరం పి.డబ్ల్యు.డి. వర్క్‌షాపు మజ్దూర్ సంఘం 8వ వార్షికోత్సవంలో శ్రీ గిరి ప్రసంగిస్తూ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు హింద్ మజ్దూర్ సభ జరిపిన కృషిని వివరించారు. కార్మిక శాసనాలు సక్రమంగా అమలుజరగేందుకు కార్మికులలో చైతన్య అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

మజ్దూర్ సంఘం వార్షిక మహాసభకు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. గోవిందాచారి అధ్యక్షత వహించారు. అంతకుముందు శ్రీ ఎస్. బి. గిరి పతాకావిష్కరణ జరిపారు.

ఎడబల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి.కె. చైతన్య సభను ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువు భత్యం సాధించుకోవడంకోసం క్రమబద్ధంగా పోరాడవలసిందని కార్మికులను ఉద్బోధించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకు

పశ్చిమ గోదావరి జిల్లాలో

మొదటిపంటకు రసాయనిక ఎరువులు దొరకని పరిస్థితి

పంపకం లోపాలపై పరిషత్తు సమావేశంలో సభ్యుల తర్జన భర్జన

ఏలూరు, జూలై 23:

సాంద్ర వ్యవసాయ పథకం అమలు జరుగనున్న పశ్చిమ గోదావరి జిల్లాలో, డెల్టా ప్రాంతంలో పండించే 5 లక్షల ఎకరాల వరి ప్రథమ పంటకు ఈ సంవత్సరం రసాయనిక ఎరువులు ఏ మాత్రము లభించవని నిన్న సాయంకాలం పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు సమావేశంలో జరిగిన చర్చల వల్ల వెల్లడైంది.

సమావేశం జిల్లా పరిషత్తు కార్యాలయంలో పరిషత్తు అధ్యక్షులు శ్రీ వేగేశన కనకదుర్గా వెంకట సత్యనారాయణ రాజు అధ్యక్షతను జరిగింది. సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ పి.ఎల్. శివరాం, సాంద్ర వ్యవసాయ పథక నిర్వహణాధికారి శ్రీ జి. వి. రత్నం హాజరయ్యారు.

సమావేశ ప్రారంభంలో పరిషత్తు వారు స్వర్గీయ శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గారి మృతికి సంతాప తీర్మానమొకటి ఆమోదించారు.

తరువాత వ్యవసాయక స్థాయీ సంఘం వారి తీర్మానాలు ఆమోదానికి వచ్చినపుడు, శ్రీ లామిరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ గోదావరిలో ఎరువులు పంపిణీ విధానం బాగానే ఉందన్నారు. "ప్రస్తుతం వచ్చిన ఎరువుల మొత్తాన్ని జిల్లా కలెక్టరు జిల్లాపరిషత్తు అధ్యక్షులు జిల్లాలోని సమితుల మధ్య పంపకం చేస్తున్నారు. సమితులు, తమకు యివ్వబడిన ఎరువుల మొత్తాన్ని తమ ఆధీనంలో వున్న గ్రామీణ సహకార సంఘాలు నిర్వహిస్తున్న డిపోలకు పంచుతున్నాయి. కాని ఈ పంపకం జాబితా తిరిగి ఫెడరేషన్ వార్కి పంపి వారి ఆమోదం పొందవలసి వుంది. దానిలో జాప్యం జరుగుతోంది. తరువాత ఈ జాబితా ప్రకారం ఎరువులు యివ్వ వలసినదని చిల్లర డిపోవారు ఫెడరేషన్ వద్దకు వెళ్లే సరఫరా చేసేందుకు లారీ భారీ లేదనడం, డబ్బు చూపితే లారీ లభ్యం కావడం జరుగుతోంది. లారీ కాక ఆడిగిన సరుకు లేదని చెప్పడం జరుగుతోంది. శంచేయుంపరిచేయాలి." అని ఆయనవన్నారు.

శ్రీ వెగొండి హరిబాబు, ఈ సంవత్సరం తిరిగి ఎరువులు కొరతగా ఉన్నాయనీ ఇంత వరకూ ప్రథమ పంటకు ఎరువులు పంపిణీ జరగలేదనీ అన్నారు.

శ్రీ పంతా సత్యం మాట్లాడుతూ, గత సమావేశంలో ఎరువుల పంపిణీ విషయం చాలా తర్జన భర్జన జరిగిందన్నారు. "ఫెడరేషన్‌లోను, గ్రామ సహకార సంఘాలలోనూ జమా ఖర్చులు బిల్లులూ అన్నీ సరిగానే ఉంటాయి. కాని ఆ బిల్లు ప్రకారం రైతు నిజంగా ఎరువు కొని తీసుకు వెళ్లాడా అనేదే సందేహం. ఈ విషయాలు విచారించేందుకు ఒక కమిటీ వేసి పని చేయవలెనని గత సమావేశంలో నిర్ణయింపబడింది. ఆ విధంగా పని జరిగిందా అని" ఆయన అడిగారు.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజా మాట్లాడుతూ, కాగితాల మీద ఎరువు జరుగుతున్నాయిగాని నిజంగా జరగడం లేదన్నారు. ఉదాహరణకు ఈ సంవత్సరం వారువల్లకు ఆమోదించిన పంపకం చేసి 2 వేలైంది. కాని కొన్ని డిపోలలో యింకా రైతులకు వరుకు లభ్యం కావడం లేదు. ఈ లోపం ఫెడరేషన్ వారిదో, గ్రామ సహకార సంఘాలదో తెలియడంలేదు. రైతులు కూడా కొని, చీటీ బజారులో అమ్ముతున్నారు. ఈ లోపాలన్నీ ఎలా పట్టుకోవడమో, ఎలా సరి జేయడమో అర్థం కావడం లేదు.'

ప్రస్తుతం ప్రథమ పంటకు అవసరమైన ఎరువులు లభ్యమయేట్లు లేదు. ప్రథమ పంటకన్నా దాళ్వాకే ఎరువులు ఎక్కువ అవసరం కనుక ఉన్న కొలదే ఎందుకూ పరిపాని విధంగా పంపకం చేసే కంటే, యిని నిర్వహించి దాళ్వా కైనా వాడుకుంటే మంచిదేమో' అని ఆయన తెల్పారు.

శ్రీ గోకరాజు రంగరాజు "ఒకసారి పరిషత్తు సమితి ఎరువులు పంపకం జాబితా ఆమోదించిన తరువాత తిరిగి ఫెడరేషన్ వారి ఆమోదం అవసరం. 2 వేలైన పంపకం జరిగినా యింతవరకూ రైతులు ఎరువు దొరకక పోవడం మన దురదృష్టం. ఉన్నదైనా పంపకం కాకపోతే చేసేదేమిటి?

అధ్యక్షులవారు ఉన్న ఎరువులు రెండవసారుకు విభజిస్తే బాగుంటుందేమోనన్నారు. కాని, జిల్లాలో వాలాయంగా ముడుపులు పుచ్చుకుని ఎరువు వేస్తారు. అట్టివారికైనా ఇస్తే బాగుంటుంది.

శ్రీ దాట్ల బలరామరాజు : లారీల సప్లై విషయమై సభ్యులు చేసిన అభ్యర్థనలు విచారం కలుగజేస్తున్నాయి. కాని, దీని విషయమై ఏ సమితి వారైనా పై అధికారులకు తెలియ పరచారా? ఎరువుల డెల్టాకన్నా పెరట ప్రాంతానికి అవసరమన్నమాట నిజమే. ఐనా డెల్టా ప్రాంతాన్ని పూర్తిగా వదలి వేయరాదు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ : ఎరువుల సరఫరా విషయంలో పూర్తి నిదేశిక ఇవ్వవలసినదిగా ఫెడరేషన్‌వారిని కోరుతూ గత జూన్ 15వ తేదీ పరిషత్తువారు తీర్మానించారు కాని ఈ నిదేశిక వారింటవరకూ వచ్చలేదు. ఎరువుల సరఫరా విషయంలో మొదట కావలసినంత మొత్తం జిల్లాకు రాకపోవడం, కట్టిన ఎరువు ఎంపిణీ విధానంలో లోపాలుండడం అనే రెండు ప్రధాన సమస్యలు మనల్ని ఎదుర్కొన్నవి. ఈ సాంద్ర వ్యవసాయ పథకం ప్రారంభించినవాడు నేను ఫెడరేషన్ అధ్యక్షుడుగా ఉన్నాను. అవాడే, ఈ పని ఫెడరేషన్ సక్రమంగా చేయుగలదా అనే సందేహం వెలుబుచ్చితే స్వర్గీయ అల్లూరి సత్యనారాయణరాజు, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, ఫెడరేషన్ అధ్యక్షులుగా మీరావిధంగా అనరాదన్నారు. కాని నేనూహించినదే నిజమని ఋజువైంది. శ్రీ రామారెడ్డి ఇతరులూ అనేక అభ్యర్థనలు చేశారు. అవి నిజమా కాదా అనే వివాదం ఇంతవరకూ జరుగలేదు.

సాంద్ర వ్యవసాయ పథకం నిర్వహణాధికారి శ్రీ రత్నం : "గత ఫసలీలో అనగా 1.7.64 నుండి 30.6.65 వరకూ జిల్లాలో 55 వేల టన్నుల ఎరువు సరఫరా చేయబడింది. కాని, ఈ మొత్తం సరిపోలేదని, చాలా కొరత ఏర్పడిందనీ, ఆందోళన వచ్చింది. కాని, అంతకు క్రితం సంవత్సరం అదే కాలంలో 49 వేల టన్నులుమాత్రం సరఫరా చేశాం. కాని ఆ సంవత్సరం ఎరువులు తీసుకొనేవారు తక్కువ గోదాములలో మురిగిపోతున్నారుని ఫెడరేషన్ వారన్నారు. ఈ స్వల్ప కాలములో ఇంత లేదా ఎలా వచ్చిందో అర్థంకాక ప్రస్తుత సంవత్సరానికి జూలై 65 నుండి జూన్ 66కి దఫాలవారీగా 49465 టన్నులు పంపిస్తామని వ్యవసాయశాఖ డైరెక్టరు తెలిపారు. ఈ మొత్తం చాలదనీ, మరో 29000 టన్నులు కావాలనీ మేమడిగాము. వీలుంటే చూస్తామనీ అన్నారు. గత ఫిబ్రవరి ప్రారంభంనుండి మేము సమితివారీ పంపకం చేయడము ప్రారంభించాం. ఫిబ్రవరినుండి మే వరకూ 16700 టన్నుల పంపకం చేశాం. కాని ఫెడరేషన్‌వారు 13 వేల టన్నులుమాత్రమే డిపోలవారికి ఇచ్చారు. పంపకంచేసిన 3600 టన్నులు వారివద్దనే ఉండిపోయింది. ఈ విధంగా మేము కేటాయించినా, వారు సరఫరా చేయకపోవడానికి, ఫెడరేషన్ వారనేక కారణాలు చెబుతున్నారు. గత మే ప్రారంభానికి మా వద్ద 3 వేల టన్నుల మాత్రమున్నాయి. వీనిలో నుండి కొంత ఎమను రిమిత్తము, కొంత చెరుకుకు, కొంత వరివారుమళ్లకూ ఎకరానికి 10 పౌనుల వంతున పంపకం చేశాము. కొంత పెరట పరిపైరులకు ఇచ్చాము. ఈ పంపకంచేసే మొత్తములో ఫెడరేషన్‌వారు, ఎంత సరఫరా చేశారో తెలియపర్చమని కోరగా వారింత సరఫరా తెలియపర్చలేదు. జూలైలో మరో 1500 టన్నులు పంపకం చేశాం. అది ఎంతవరకూ సరఫరాయైందో తెలియలేదు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరాజు ఈ పార్శ్వ పంటకు పంపకం ప్రారంభిస్తే, ఉన్నవరుకును జిల్లా అంతా సమానంగా పంపిని, కొందరికిచ్చి మరి కొందరకు మానడం ఉండదు. ఉన్న సరుకు చాలా స్వల్పం. ఎవరికీ చాలదు. కనుక దీన్ని దాళవా కొరకు దాచి ఉంచాలి అంటున్నాను. పెరట పైరుకు యిస్తే కొంత ఇవ్వవచ్చును.

శ్రీ జె. వెంకట్రామయ్య జిల్లాకు పంపిన పంట రసాయనిక ఎరువులు వెంటనే సరఫరా చేస్తూ పంపకం అంతా, ప్రభుత్వ శాఖల ద్వారా జరిపించ వలసిందని ఒక తీర్మానం ప్రతిపాదించారు. శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ బలపర్చారు.

శ్రీ వేగొండి హరిబాబు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ప్రజా సంస్థలచేతులలో ఈ పంపకం పీకటి బజారుకు త్రోవ తీస్తోందని అభిప్రాయపడ్డారు. వెనుక ఈ పంపకం అధికారుల చేతిలో ఉన్నప్పుడు ఆ విధంగా జరగలేదని చెప్పగలరా అన్నారు.

అనధికారులు తప్పుచేస్తే ప్రజలు వీధి బెట్టి అడగగలరు కాని అధికారులను అలా అడగ లేరనికూడా ఆయన అన్నారు.

ఆకిడీదసమితి అధ్యక్షులు మాట్లాడుతూ, ఒక ఎరువుల విషయంలోనే గాక, సాంద్ర వ్యవసాయ పథకం క్రింద పంపిణీ జరుగుచున్న బింకరేడుల విషయంలోనూ ఇలాగే ఉందన్నారు. "పీకటి బజారును తట్టుకోలేదనడం సరికాదు. సరియైన చర్య తీసికొనవలుంటే విస్పికోడేరు సమితిలో ఈ బింకరేడుల పర్మిట్లు విషయంలో, అనేక పర్మిట్లు, అసలు లేని మనుష్యుల పేరిట పుట్టి, పరూయిల్, సమితి అధ్యక్షుల పోర్జరీ సంతకాలతో, రేకులు తీసికొన బడ్డాయి. వాని విషయంలో లిఖిత పూర్వకమైన బలమైన సాక్ష్యం ఉన్నది. ఈ విషయంలో విచారించాలి.

జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ వారి వద్ద మంచి నిదేశిక రాలేదు కనుక, ప్రస్తుతానికి తమ తీర్మానం ఉపసంహరించుకోవలసిందని అధ్యక్షులవారు శ్రీ వెంకట్రామయ్యను కోరారు. వారు అంగీకరించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం చర్చలో కల్పించుకొని ఈ విషయాలు చెప్పారు.

'ఈ నెల 18వ తేదీ హైదరాబాదులో జిల్లా కలెక్టర్లు, పరిషత్తుల అధ్యక్షుల సమావేశం జరిగినపుడు ఈ విషయాలన్నీ సాకల్యంగా చర్చించ బడ్డాయి. రాష్ట్రమంతటికీ ఈ సంవత్సరం ఎరువుల కొరత ఏర్పడింది. మన జిల్లాకూ అదే పరిస్థితి ఏర్పడింది. మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని 6 లక్షల టన్నుల ఎరువులు ఇవ్వవలసిందనీ, అలా యివ్వజాపోతే, వచ్చే సంవత్సరం మనం వారు కోరిన విధంగా ఆహార ధాన్యాలు సరఫరా చేయలేమనీ తెలిపాను. ముందు ఎరువుల సరఫరా విషయంలో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఎరువుల పంపకం పర్యవేక్షించే సహకార సంఘాల డివ్యూటీ రిజిస్ట్రారు మార్కెటింగ్ ఫెడరేషన్, జిల్లా సహకార బ్యాంకుల ప్రతినిధులు, సాంద్రవ్యవసాయ పథక నిర్వహణాధికారి కలసి ఒక ఉపసంఘంగా ఈ పంపిణీ జరపాలని నిర్ణయించ బడింది—పంపిణీ విషయంలో పనం మార్పులు కోరబడ్డ. ఇంకా ఎరువులు పెద్ద మొత్తంలో కావలసి కోరుదాం. పై సమావేశంలోనే ఈ పంపిణీ సహకార సంఘాల ద్వారానే జరిగాలని నిర్ణయం తీసికోబడింది. అందుకు భిన్నంగా తీర్మానం చేసి లాభంలేదు. ఫెడరేషన్‌వారు ఎరువుల విషయంలో, సరకు నిల్వ చేయడం, ఇవ్వమన్న వారికి ఇవ్వడం అనే పనులకు మాత్రమే బాధ్యత వహించారు. మిగతా పంపిణీ విషయంలో, ఎవరికి ఎప్పుడు, ఎంత ఏ ఎరువులు ఇవ్వాలి అనేది ఇతరులు నిర్ణయిస్తారు. దీనిలో ఫెడరేషన్ వారి జోక్యం లేదు. ఈ పంపిణీ విషయంలో జిల్లా కలెక్టరు, పరిషత్తు వారు యిచ్చే ఆజ్ఞలను వారు పాలించాలి.

పంపిణీ విషయంలో లోపాలు సరిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం ఫెడరేషన్ వారివల్ల దిగుమతి చేయబడిన వారి గోదాములలో నిల్వ చేసినామని వారు తెలిపిన సరకునే పంపిణీ చేస్తున్నాము. కనుక సరుకు లేదని ఎవరైనా అంటే అది పొరబాటు. అలా ఎవరైనా అంటే వెంటనే జిల్లా కలెక్టరుకు తెలియపర్చండి. లారీల విషయంలో కూడా ఫెడరేషన్ వారి లారీలు సిద్ధంగా లేకపోతే డిపోల వారే తాము లారీలో తీసికొని పోవచ్చు. అప్పుడు వారికి ఫెడరేషన్ వారి లారీ కంట్రాక్టు రేటు ప్రకారం ఖర్చులు ఇవ్వ బడతాయి. అంతే కాని ఎక్కువ ఖర్చు చేశామంటే ఇవ్వ లేరు పడదు.

సంపిణీలో ఉన్న లోపాలను సరి చేయడానికి ఈ క్రింది విధానం అనుసరిస్తే బాగా ఉంటుంది. ప్రతి సమితిలోనూ 10, 15 డిపోలకు ఎక్కువనేవు. ప్రతి సమితికి ముగ్గురకు తక్కువ కాకుండా పర్యవేక్షకార్లు ఉంటారు. ఉన్న డిపోలను ఈ పర్యవేక్షకార్లు మధ్య పంచి, వారివారి ఆధీనంలోని డిపోలకు ఎరువులు సరఫరా అయ్యేటట్లు ఇవ్వడం మొదలెట్టవలసినదిగా జరుగుచున్నట్లే కేటాయింపులు చూచి బాధ్యత వహించేట్లు చేస్తూ, పిరందరి మీదా అధికారిని పర్యవేక్షణ చేయవలసినదిగా చెప్పాం. ఈ విధంగా కారులు ఎరువుల సరఫరా తరుచనుకుంటే ఆ పనిలోకే ఉండేట్లు చూడాలి. డిపోవారు ఎరువులు కొనేటప్పుడు సరిగా లెక్కపెట్టుకుని అమ్మి సొమ్ము చెల్లించేటట్లూ వీరు చూడాలి.

(స్వ. వి.)

బ్రిటన్‌లో బోనెడ్ జంతు ప్రదర్శనశాల: బడిపిల్లలు చిరుతపులిని చూస్తున్నారు.

రాష్ట్రవార్తలు

ప్రత్తిపాడు సమితి అభివృద్ధి కార్యక్రమం

గుంటూరు, జూలై 22 : 1964—65 సంవత్సరానికి గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు సమితిలో రు. 2,09,100లు రోడ్డు పని నిర్వహించటానికి నిశ్చయించబడింది. ప్రత్తిపాడు సమితి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జి. సూర్యనారాయణ ఈ విషయాన్ని తెలియ జేశారు. పట్టిచెరుకూరులో మంచినీళ్ల పథకానికి రు 47000లు కేటాయించారు. ఒక ప్రాథమిక పాఠశాలకు రు. 11,630లు మంజూరు చేశారు. ప్రత్తిపాడులో అంగన్‌వాడి అనుపత్రికి రు. 17,653 మంజూరు చేశారు. ప్యాకేజి కార్యక్రమానికి పట్టి చెరుకూరు, కుర్నూతల, వాయువేపాడు గ్రామాలలో 100 యకరాల స్థలాన్ని నిర్ణయించారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ పి. హెచ్. వెంకటేశ్వర్లు విస్తరణ అధికారుల కృషిని సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎల్. ఎల్. రెడ్డి, పి. కోటేశ్వరరావు (ఎం. ఎల్. ఎ) పి. బి. కోటేశ్వరరావు (జిల్లా పంచాయితి ఆఫీసర్) ఎన్. గోపాల కృష్ణమూర్తి జిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు ఈ సమావేశానికి హాజరైనారు.

* * *

ఈమని సమితి భవన విస్తరణకు రు. 12,500 —లు మంజూరు చేయబడింది. సమితి స్టాండింగు కమిటీ శ్రీ పిపిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నది. అందుకు రు. 12,500 — మంజూరు చేశారు.

కొత్తపేట పాఠశాల విజ్ఞాన సమితి

కొత్తపేట హైయర్ సెకెండరీ స్కూలు విజ్ఞానసమితి ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి.వి. రమణయ్య సభ్యులకు స్వాగతం చెప్పారు. సభకు జిల్లా పరిషదుపాధ్యక్షుడు శ్రీ కందుకూరి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. మంతెన వెంకట సూర్యనుక్కి రాజు విజ్ఞాన సమితికి ప్రారంభోత్సవం జరపారు. విజ్ఞానసమితి విద్యార్థి కార్యదర్శి చి. వి.వి.ఎస్. సత్యనారాయణ కార్యదర్శి నివేదిక సమర్పించాడు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజావత్సవాయి కృష్ణంరాజు బహుమతులు, శ్రీయుతులు శ్రీ నడువాల నాగేశ్వరరావు, కోనూరి రామకృష్ణంరాజు ముగ్గురిగే వారు సభలో పాల్గొన్నారు. శ్రీ చెన్నుపల్లి సుబ్బారావు స్వీయకవితా గానముతో సభా సదులను రంజింపజేసినది. విజ్ఞానసమితి వారిని సముచితముగా గౌరవించినది. శ్రీ వెంపరాల శివబ్రహ్మశాస్త్రి వందన సమర్పణం చేశారు.

ఏలూరులో కుటుంబ నియంత్రణ గోష్ఠి

పశ్చిమ గోదావరిజిల్లా కుటుంబనియంత్రణ సంఘం ఆధ్వర్యాన జిల్లా అప్పుతిలో ఇటీవల కుటుంబనియంత్రణను గురించి గోష్ఠి ఏర్పాటుచేయబడింది. జిల్లా వైద్య శాఖాధికారి డా. టి. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. పి.ఎస్. నెల్సన్, కుటుంబనియంత్రణముపు గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, ఇటీవల క్రొత్తగా ఇందు నిమిత్తం రూపొందిరచబడే 'లూప్' విధానమును గురించి వివరించారు. ప్రభుత్వం త్వరలోనే ఈ పరికరమును ప్రజలందరికీ అందుబాటులోనికి తీసుకొనవచ్చునుకు చర్యలు తీసుకొనబడుతున్నదని తెలియపర్చారు. డా. శంకర రామారావు, టి. రామకృష్ణారావు (జిల్లా పౌర సంబంధాల అధికారి), పి. రామచంద్రరావుకూడా ఉపన్యసించారు. (స్వ.వి.)

గుంటూరు జిల్లాలో వివిధ సమితుల కార్యక్రమాలు

గుంటూరు, జూలై 21 : తెనాలి సమితిలో చెప్రా స్మారక నిధికి ఇప్పటికి రు 17,500 —లు వసూలు అయిందని, తెనాలి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు ప్రకటించారు. ఈ తెనాళిరుకు రు 30000—లు వసూలు చేయటానికి కృషి జరుగుతోంది అని ఆయన తెలియ జేశారు.

* * *

నంత మాగులూరులోని జిల్లా పరిషత్ హైస్కూలుకు గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. హనుమంతరావు, (జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు), కె. వెంగళరెడ్డి (ఎం. పి), సి. హెచ్. రామకోటయ్య (ఎం. ఎల్. ఎ) ప్రసంగించారు. సమితి అధ్యక్షులు శ్రీ పి. హెచ్. వీరయ్య స్వాగతం చెప్పారు.

ఉయ్యూరు యువజన కాంగ్రెస్

సమితి యువజన కాంగ్రెసు కమిటీ కార్యవర్గం ఎన్నికలు ఇటీవల ఏకగ్రీవంగా జరిగినవి. ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు : శ్రీయుతులు వెల్లంకి శ్రీ వేణుగోపాలరావు (ప్రధాన కార్యదర్శి) రాచపాచాల్, పరుచూరిగురుప్రసాద్‌రావు (సహాయ కార్యదర్శులు), తుమ్మల లక్ష్మణరావు, రామినేని ఏకాంబరం, కాకాని వెంకటేశ్వరరావు, మెసల కొండారెడ్డి, గంటూ రామచంద్రరావు, చిగురిపాటి కుటుంబరావు, మోర్లా మొహమద్‌అలీ ఇప్పపానీ, గోన రాధాకృష్ణమూర్తి కార్యవర్గ సభ్యులు.

ఈ క్రింది ఇరువురు జిల్లా యువజన కాంగ్రెసు ప్రతినిధులుగా ఎన్నికైరి.

1. శ్రీ వెల్లంకి వేణుగోపాలరావు, 2. మోర్లామొహమద్‌అలీ ఇప్పపానీ.

చోడవరం రోటరీ క్లబ్బు

చోడవరం రోటరీక్లబ్బు సాధారణ సమావేశం శ్రీ విజ్ఞప్తి సోమేశ్వరరావుగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. అధ్యక్షులు పరిచయ ఉపన్యాసం అనంతరము శ్రీ కె. లోకయ్య తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పారు. రాజ్యసభ సభ్యులు శ్రీ కాను వెంగళరెడ్డి మాట్లాడుతూ, మిల్లర్ల సంఘానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు.

శ్రీ మువ్వల వెంకటేశ్వర్లు వందనసమర్పణ చేశారు.

డా కి నా డ

శ్రీ గాయత్రీ పీఠాధిపతులగు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీస్వామివారు కాకినాడ వాస్తవ్యులు లబ్ధసంపాదిత చాతుర్మాస్యకుగాను కాకినాడకు దయచేసి రామరావుపేటలోని శంకరమఠంలో నివాసంచేసి రంగభజన మందిరంలో గీతోపన్యాసాలిస్తున్నారు.

శ్రీవారికి వ్యాసపూజ మహోత్సవం. శ్రీ తురగా రామచంద్రరావు మహా వైభవముగా జరిపించారు. శ్రీ వారుగు, వాడీక విద్వాంసులు శ్రీ కుప్పా లక్ష్మణాచారి వ్యాస పూజను గురించి చాతుర్మాస్య దీక్షను గురించి ఉపన్యసించారు.

* * *

శ్రీ కుప్పా లక్ష్మణాచారి రామారావుపేట రంగభజన మందిరములో శ్రీ గాయత్రీ పీఠాధిపతుల అధ్యక్షతను సంధ్యారంగనమస్కారంచి ఉపన్యసించారు. వారాసాగి పెద్దలు ఎంతో దీర్ఘపాములో పని శ్రీ లక్ష్మణాచారిని సన్మానించారు.

కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షిత కవి సన్మాన సన్నాహం

విజయవాడ, జూలై 23 : శ్రీ వ్యాస మహర్షి ప్రపాదించిన మహా పురాణమునకు తెదుగున అనువదించి ప్రసిద్ధికెక్కిన శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులను ఘనముగా సన్మానం చేయటానికి ఇక్కడ సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. అగస్టు నెలలో విజయవాడలో ఈ సన్మానం జరపటానికి ఏర్పాట్లుచేస్తున్నారు. అనేకమంది ప్రముఖులలోకూడిన సన్మాన సంఘం ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు జూలూరి రామకృష్ణరావు, తెన్నేటి విశ్వనాథం, జంధ్యాల సోమయాజులు, దువ్వూరి సరస్వతి, డా. టి.వి.ఎస్. చలపతిరావు, డా. జంధ్యాల దక్షిణామూర్తి, బి.ఎస్. రాజు, ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్, ఎమిశెట్లు సీతారామయ్య, కల్లూరి సుబ్బారావు, దంటు భాస్కరరావు, ఈదర వెంకటరమయ్య, కాకరపర్తి భావనారాయణశాస్త్రి, డా. నోరి వెంకటేశ్వరశాస్త్రి మొదలగువారు ఈ సన్మాన సంఘంలో సభ్యులు. శ్రీ మల్లెశ్రీరామమూర్తి, సమావేశకర్త.

** దినఫలం **

పూర్వపు వ్యవహారాలకు : జూలై 26 సోమవారం తిథిమంచిది, ఉదయం 6—27 గంటల వరకు నక్షత్రం మంచిది, తరువాత మంచిది కాదు. 27 మంగళవారం తిథి మంచిదికాదు. ఉదయం 6—51 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు : జూలై 26 సోమవారం తిథిమంచిది. ఉదయం 9—27 గంటలవరకు నక్షత్రం మంచిది (ఆనందయోగం మంచిది) తరువాత మంచిదికాదు, (కాలదండయోగం సామాన్యం). 27 మంగళవారం—తిథిమంచిది కాదు. ఉదయం 6—51 గంటలవరకు నక్షత్రం మంచిదికాదు. (చరయోగం మంచిది కాదు), తరువాత మంచిది. (స్థిరయోగం సామాన్యం).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

26-7-1965 సోమవారం

శక సం 1887 శ్రావణ మాసం 4]

మేషం

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది గాని సాటివారితో పోటీ పెరగడం వలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. రావలసిన డబ్బుమీద ఆధారపడి నూతన వ్యవహారాలను ప్రారంభించడంవలన ముప్పుందు యిబ్బంది కలుగుతుంది. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో మీ ఆలోచనకు అనువైన సంఘటనలు జరుగుతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రాప్తాపాకరంగా ఉంటాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

నిన్నటికంటే ఈ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు యేర్పడిన చికాకులు క్రమంగా తొలగిపోతాయి. ఉద్యోగంలో కొంచెం కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సజ్జన సాంగత్యం అభిస్తుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే కొత్త సమస్యలు తలయెత్తడంవలన ఆందోళన కలుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదిలి వేయడం మంచిది. పుణ్యకార్యాలు చేస్తారు. ఆశ్లేష నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించడంవలన ఆదాయం గాలా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంత వరకు లాభించగల మార్గములు ఉన్నాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

అధికారులవలన జరుగవలసిన వ్యవహారములయందానికి మీకు కొంతమంది [illegible] సహకారం లభిస్తుంది. వృత్తిలో సరువారిలో గౌరవం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధు[illegible] సాయం చేస్తారు. ఉత్తరా నక్షత్ర [illegible] మిగిలిన వారి కంటే అనుకూలంగా ఉంటుంది.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధి సాధించగలరు. విలాస వస్తువులు కొంటారు. స్వాతీ నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

వృశ్చికం

అభివృద్ధిమాట యెలాగ ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో యథాతథ స్థితిని కాపాడుకొనడానికి శ్రమపొందవలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో యితరుల ఆశ్యాంవలన నష్టం వస్తుంది. ప్రయాణాలు ఫలిచవు. జ్యేష్ట నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

ఆదాయంమాట యెలాగ ఉన్నా, అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా సాగడంవలన ఈ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో నూతన నవకాశాలు లభించగల సూచనలు ఉన్నాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే అనుకూలంగా ఉంటుంది.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీ అంచనాలు తారుమారు కావడంవలన వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో కొంత మంది వ్యక్తులు మీ మంచితనాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తారు. శ్రవణ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

ఈ దినం మీరు జరిపే వ్యవహారాలన్నీ కేవలం లాభాపేక్షతోనే కాకుండా ప్రయోజనమే కాకుండా మున్ముందు చాలా ఉపయోగం ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అలంకార వస్తువులు కొంటారు. శతభిషా నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

మీనం

భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో బేధాభిప్రాయాలు ఏర్పడడంవలన కొన్ని వ్యవహారాలు నిలిచిపోవచ్చును. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద సఫలమౌతాయి. రేవతి నక్షత్ర జాతకులు జా

గోవా సమస్యపై తిరిగి ఢిల్లీలో సమాలోచనలు

మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులతో చర్చల అనంతరం పార్లమెంటరీబోర్డు నిర్ణయం

బెంగుళూరు, జూలై 24: గోవా భవిష్యత్ ప్రతిపత్తి సమస్యనుగూర్చి మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాన్ని గోవా ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కకోడ్కర్ అభిప్రాయాన్ని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు ఆలకించింది.

సమాలోచనలు 90 నిముషాలసేపు కొనసాగిన అనంతరం గోవా సమస్యపై తుది నిర్ణయం తీసుకునే నిమిత్తం ఢిల్లీలో తిరిగి సమావేశం కావాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

నేటి సమావేశంలో పార్లమెంటరీ బోర్డు, ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా, అపూర్వ భావాలను వినటం మాత్రమే చేసిందని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మనేన్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

గోవా భవిష్యాన్ని పదేళ్లవరకూ నిర్ణయించరాదంటూ తాము ఇది వరలో చేసిన సూచనను శ్రీ కకోడ్కర్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప పునరుద్ఘాటించినట్లు తెలుస్తోంది.

పార్లమెంటరీ బోర్డు ఎలాంటి నిర్ణయం చేసినా, గోవాను మహారాష్ట్రలో విలీనం చెయ్యాలంటూ గోవా శాసన సభ ఇదివరకే చేసిన తీర్మానానికి అది అనుగుణమైనదిగా ఉండాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అన్నట్లు తెలియవచ్చింది. విలీనీకరణ సమస్యను తేల్చేందుకు గోవాలో వెంటనే ఎన్నికలు జరిపించాలంటూ తాము చేస్తూ వచ్చిన వాదాన్ని ఆయనన్కొక్క చెప్పారని కూడా తెలిసింది.

విలీనీకరణ సమస్యపై పార్లమెంటరీ బోర్డు ఎలాంటి నిర్ణయానికి వచ్చినా తాము దానికి బద్ధులమై ఉండగలమని శ్రీ బల్వంతరాయ్ మెహతా అన్నట్లు తెలియవచ్చింది. గోవాను విలీనం చెయ్యాలన్న నిర్ణయానికి ఎప్పుడు వచ్చినా, డయు, డామన్‌లను గుజరాత్‌లో విలీనం చెయ్యాలని ఆయన చెప్పారట.

గోవా ప్రతిపత్తి యథాతథంగా కొనసాగుతుందంటూ స్వర్గీయ ప్రధాన మంత్రి నెహ్రూ ఇచ్చిన హామీని గౌరవించాలనీ, ఆ వాగ్దానాన్ని త్రోసిపుచ్చరాదనీ మైసూరు ముఖ్య మంత్రితోపాటు తాము కూడా పార్లమెంటరీ బోర్డుకు చెప్పామని శ్రీ కకోడ్కర్ పత్రికా విలేఖరులకు తెల్పారు. ఎన్నికలు జరిపించటం ద్వారా గోవా భవిష్యత్ ప్రతిపత్తిని తేల్చివేయరాదనీ, ప్రజల అభిమతాన్ని తెలుసుకునేందుకు మరొక మార్గాన్ని ఏదైనా కనుగొనాలనీ తాము ఆ బోర్డుకు చెప్పామన్నారు.

పార్లమెంటరీ బోర్డు సభ్యుడు శ్రీ జగ్జీవన్‌రామ్ సమావేశ మందిరంనుంచి బయటకు వస్తూ "వారి అభిప్రాయాలను వారు వ్యక్తం చేశారు. మేము వాటిని విన్నాం." అని తెల్పారు.

సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాన మంత్రి కాక, బోర్డు సభ్యులందరూ—శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, జగ్జీవన్‌రామ్, శ్రీమతి ఇందిరా గాంధి, ఎస్. కె. పాటిల్, వై. బి. చవాన్, ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్—హాజరయ్యారు. దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందా ప్రత్యేక ఆహ్వానంమీద సమావేశానికి వచ్చారు.

కామరాజ్‌తో యునైటెడ్ గోవన్స్ పార్టీ నాయకుని చర్చ

బెంగుళూరు, జూలై 24: గోవా శాసన సభలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న యునైటెడ్ గోవన్స్‌పార్టీ నాయకుడు డా. జాక్ సిక్వేరా, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజును నేడు కలుసుకున్నారు.

గోవా శాసనసభ ప్రతిపక్షం ఉపనాయకుడు శ్రీ వి. ఎస్. సర్మాల్కర్, యునైటెడ్ గోవన్స్‌పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సి. ఫర్టాడో, గోవా శాసనసభ సభ్యుడు శ్రీ ఇ. పిమెంటా కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కలుసుకున్న ప్రతినిధివర్గంలో ఉన్నారు.

స్వర్గీయ ప్రధానమంత్రి నెహ్రూ గోవా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని గౌరవించవలసిందిగా శ్రీ కామరాజును తాము కోరామని డా. సెక్వీరా సమావేశానంతరం పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

గోవా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కకోడ్కర్, తదితర గోవా కాంగ్రెసు నాయకులు కూడా ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని, శ్రీ కామరాజును కలుసుకున్నారు. గోవాసమస్యనుగూర్చి శ్రీ కకోడ్కర్ శ్రీ ఎస్. కె. పాటిల్‌తోనూ, తదితర నాయకులతోనూ కూడా చర్చించారు.

చవాన్‌పై మైసూర్ ప్రతినిధుల విముఖ్య

సమావేశం నుంచినిష్క్రమణకు మహారాష్ట్రప్రతినిధుల యత్నం

బెంగుళూరు, జూలై 24: మైసూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. హనుమంతయ్య, తదితర ప్రతినిధులు నేడు సమావేశంలో పాల్గొన్న శ్రీ వై. బి. చవాన్ [illegible] శ్రీ కె. కామరాజ్ [illegible] మహారాష్ట్ర ప్రతినిధులు సమావేశంనుంచి నిష్క్రమించడానికి ఉద్దేశించగా, లటువంటి చర్య తీసుకోవలదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వారిని వారించారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయకరావ్‌పాటిల్ ఈ విషయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సలహాను ప్రధాన మంత్రి సమర్థించారు.

మైసూర్ ప్రతినిధులు శ్రీ చవాన్‌పై చేసిన విమర్శల పట్ల మహారాష్ట్ర ప్రతినిధుల భావాలను గమనించవలసిందని తాను కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ వ్రాసినట్లు శ్రీ వినాయక్‌రావ్‌పాటిల్ తెలియజేశారు.

ముస్లింకాంగ్రెస్‌వాదులు సాదిక్‌తో సమావేశం

జాతీయముస్లింలకు నాయకత్వం వహించవలసిందిగా విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 24—ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరైన వివిధ రాష్ట్రాల ముస్లిం కాంగ్రెస్‌వాదులు నేడిక్కడ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌ను కలుసుకుని తమ సమస్యలను గురించి చర్చించారు.

జాతీయ ముస్లింలకు నాయకత్వం వహించవలసిందని ఈ కాంగ్రెస్‌వాదులు శ్రీసాదిక్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

ప్రజా వ్యవహారాలలో ఎక్కువగా పాల్గొని భారత జీవనంలో ప్రముఖ పాత్ర వహించవలసిందని శ్రీ సాదిక్ ముస్లిం కాంగ్రెస్‌వాదులకు సలహా ఇచ్చారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక రాజ్యాంగాన్ని ముస్లిం కాంగ్రెస్‌వాదులు పటిష్టం చేయాలని శ్రీ సాదిక్ కోరారు.

అలీఘర్ విశ్వవిద్యాలయం పరిపాలనా పాటవాన్ని పటిష్టం చేసేందుకే ఇటీవల ఆర్డినెన్స్ జారీ చేయబడినదని, ఆర్డినెన్స్‌కు, విశ్వవిద్యాలయం సంప్రదాయాలకు సంబంధం లేదని శ్రీ సాదిక్ వివరించారు.

ప్రపంచ శాంతి మహాసభకు ఢిల్లీ నుంచి రచయిత శ్రీ సార్త్, టస్క్స్ రచయిత శ్రీ ఇలాన్ విన్రాన్‌బర్గ్‌లు హాజరైనారు. శ్రీ విన్రాన్‌బర్గ్ ఎడమవైపున వున్నారు. (యు. పి. ఐ.)

గ్రామీణ ప్రజలకు పథకాల ప్రయోజనం

మంత్రి శ్రీ దేశాయ్

శ్రీనగర్, జూలై 25—దేశంలోని ప్రాజెక్టులనుంచి కలిగే ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు చేరకపోయినట్లయితే ప్రజాస్వామ్యం నిలవజాలదని కేంద్ర సమాజ వికాసం, పంచాయతీరాజ్య మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు స్పష్టం చేశారు.

సమాజ వికాసం, పంచాయతీరాజ్య 14 వ వార్షిక సమావేశం మొదటిరోజు జరిగే చర్చలకు ఆయన అధ్యక్షత వహించారు. దేశంలో ప్రణాళికల అమలులో ప్రజలను చేర్చి, తద్వారా మానవ సంపదను వినియోగించాలని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికి, చతుర్థ ప్రణాళికలో ఆధునిక పనిముట్లు వాడకం ఎక్కువ చేయటంపై ఎక్కువ కృషి చేయడం జరుగుతుందని శ్రీ డే అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేయడంలో పంచాయతీరాజ్య సంస్థలు వచ్చే ప్రణాళికలో ప్రముఖ పాత్ర వహించగలవని ఆయనవివరించారు.

ఈ ప్రణాళికలో

ఉపాధి కల్పన లక్ష్యం నెరవేరని పరిస్థితి

ఆశించినదానికంటే 10 లక్షలమందికి నిరుద్యోగం: దాతార్ పత్రం

న్యూఢిల్లీ, జూలై 24: ఉద్యోగావసరాలకు, ఉద్యోగావకాశాలకు మధ్యకిలరం ఒక ప్రణాళికా కాలంలోకంటే మరొక ప్రణాళికా కాలంలో విస్తృతం అవుతోంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉద్యోగావకాశాల కల్పనకు నిర్ణయించుకున్న లక్ష్యం పూర్తిగా నెరవేరక పదిలక్షల మేరకు తగ్గుదల కనిపించవచ్చు.

ప్రణాళికాసంఘం తాలూకు కార్మిక, ఉపాధికల్పన విభాగం ప్రధానాధికారి శ్రీ బి. ఎస్. దాతార్ రూపొందించిన ఒక పత్రం ఈ విషయం సూచించింది.

మూడవ ప్రణాళిక ప్రారంభంలో నిరుద్యోగుల సంఖ్య సుమారు 80 లక్షలని ఎప్పుడు అంచనా వేయబడిందనీ, ఈ ప్రణాళికా కాలంలో కొత్తగా 1 కోటి 70 లక్షలమంది కార్మికవర్గంలో చేరినట్లు అంచనాలు తెల్పుతున్నాయనీ ఈ పత్రం పేర్కొన్నది. ప్రజలకు, ప్రత్యేకించి గ్రామీణులకు పాక్షిక ఉపాధి కల్పించటంతోపాటు 1 కోటి 40 లక్షలమందికి ఉద్యోగ వసరులు చూపాలని మూడవ ప్రణాళికలో తొలుత లక్ష్య నిర్ణయం జరిగింది.

ప్రస్తుత ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాలలో జరిగిన ఖర్చులు, ఐదవ సంవత్సరం ఖర్చు అంచనాలు, గ్రామసీమలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిదృష్ట్యా, ఆదిలో నిర్ణయించుకున్న లక్ష్యంనేళకు 1 కోటి 40 లక్షలమందికి ఉద్యోగ వసరులు కల్పించేలా ఉండదనీ, 1 కోటి 30 లక్షల మందికి మాత్రమే ఉపాధి కల్పించవచ్చుననీ అంచనా వేయబడింది.

అనుబంధ గ్రామీణ కార్యక్రమాలకు సంబంధించినంతవరకూ, ఇటీవల కొంతకాలంక్రితంగాని, ప్రస్తుతంలోకాని పెద్ద పెట్టున ఉద్యోగావకాశాలను కల్పించామనిగాని కల్పించవచ్చునని భావించటం అనేక కారణాలవల్ల వాస్తవికతకు విరుద్ధమైన సంగతి అవుతుందని ఈ పత్రం వివరించింది.

మొదటి పంచవర్ష ప్రణాళికాకాలంలో నిజమే, దలిమిరా ఏ ప్రణాళికాకాలంలోనూ [illegible] ఉద్యోగ వసరులు సమకూర్చలేకపోయినట్లు [illegible] ప్రణాళిక ఖర్చుల తగ్గుదల, ఇంధనాలు వెలువడిన, లక్ష్యిక వ్యవస్థలోని కొన్ని ముఖ్యమైన రంగాలలో లక్ష్యాలు నెరవేరకపోవటం ఇందుకు కారణం.

అయితే మూడు ప్రణాళికలలోనూ ఉపాధి కల్పనకు పెద్దపెట్టున కృషి జరిగినట్లు స్పష్టం అవుతోంది. కార్మికవర్గంలో కొత్తగా చేరినవారి సంఖ్య, అదనంగా సృష్టించబడిన ఉద్యోగాల సంఖ్యను మించిపోయినందున, ఈ ప్రణాళికాకాలంలో ఉద్యోగావకాశాలు విరివిగా పెరిగినప్పటికీ, పరిస్థితి క్షీణించింది. ప్రాథమిక జవాబు చాలాఎక్కువగా ఉండటం, జవాబాలేనూ, కార్మికవర్గంలోనూ పొలువరి పెరుగుదలలేకు పెచ్చు ఉండటం మన ముందుఉన్న ప్రధానమైన చిక్కులని ఆ పత్రం తెలియజేసింది.

వాలుగవ ప్రణాళికాకాలంలో కార్మిక వర్గంలో కొత్తగా చేరేవారి సంఖ్య 2 కోట్ల 30 లక్షలువరకూ ఉండవచ్చునని అంచనా వేయబడింది.

—:o:—

టన్నుబరువైన టెలివిజన్ పరికరాలు

జర్మనీచే సరఫరా

న్యూఢిల్లీ, జూలై 24: భారత దేశంలో జర్మనీ రాయబారిగా నియుక్తులైన శ్రీ డయట్రిచ్‌చవాన్ మిర్‌బాచ్ నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

ఆకాశవాణికోసం టన్నుకు పైగా బరువున్న టెలివిజన్ పరికరాలను కూడా ఆయన తీసుకు వచ్చారు. విమానాశ్రయంలో శ్రీ మిర్‌బాచ్‌కు లాంఛన మర్యాదల అధికారి శ్రీ ఎం. ఎల్. త్రివేది, విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ తరపున, జర్మనీ రాయబారి డాక్టర్ లూడెర్స్ స్వాగతమిచ్చారు.

జూలై 30 న ఆయన తమ అధికార పత్రాలను రాష్ట్రపతికి సమర్పిస్తారు.

తెలుగు పండితుల ట్రెయినింగ్ సర్టిఫికేట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూలై 25: తెలుగు పండితుల ట్రెయినింగ్ సర్టిఫికేట్ పరీక్షాఫలితాలు ఇవి:—

ప్రథమతరగతి—లేరు.

రెండవతరగతి:—128 మరియు 149

మూడవతరగతి: 1 2 4 6 7 8 9 14 15 16 17 18 19 22 23 25 29 30 31 38 39 40 41 44 45 46 47 53 54 56 58ఎ 60 62 63 67 70 71 72 74 75 76 77 78 80 82 84 86 88 89 90 93 94 95 97 98 99 101 02 03 04 06 07 09 12 13 15 20 20ఎ 20బి 22 25 26 29 30 33 36 38 39 41 44 46 47 48 50 52 53 55 56 58 62 67 68 69 73 75 77 79 80 82 84 85 86 89 90 94 96 202 04 05 06 07 08 16 18 19 24 28 30 32 36 37 40 42 మరియు 43.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు:

165 166 212 214 223 226 229 231 233 234 మరియు 235.

హిందీ పండితుల ట్రెయినింగ్ సరిఫికేట్

హైదరాబాద్, జూలై 25: హిందీ పండితుల ట్రెయినింగ్ సర్టిఫికేట్ పరీక్షా ఫలితాలు ఇవి:—

సీనియర్ గ్రేడ్

ప్రథమతరగతి: 96 99 110 112 124 మరియు 133

రెండవతరగతి: 2 3 5 9 11 14 18 21 22 23 24 26 31 35 36 37 41 42 44 46 48 49 50 51 53 56 58 64 70 78 97 98 101 03 04 06 07 08 09 11 15 17 18 22 23 26 27 29 30 31 32 34 36 37 38 మరియు 40

మూడవతరగతి: 1 4 6 7 10 12 13 15 17 19 20 26 27 29 30 32 33 34 38 39 40 43 45 47 52 54 55 57 59 60 61 62 63 65 66 67 68 69 71 72 73 74 76 79 80 81 82 84 86 87 88 89 90 91 92 94 95 100 02 05 13 16 20 25 28 మరియు 41

గెలుపు—ప్రాక్టికల్: 16 26 75 77 85 121 మరియు 135

జూనియర్ గ్రేడ్

ప్రథమతరగతి: 189 209 39 40 41 42 44 54 మరియు 72

రెండవతరగతి: 142 44 46 48 49 50 51 54 56 60 62 64 76 77 80 87 88 94 96 200 27 43 45 46 47 48 50 51 52 53 55 56 57 58 59 60 61 63 65 70 71 73 76 79 342 మరియు 343

మూడవ తరగతి: 143 45 47 52 53 55 57 58 59 63 65 66 68 70 72 74 75 82 83 84 86 90 91 95 97 98 99 201 03 04 05 06 07 08 10 11 12 13 14 17 18 19 20 22 23 24 25 29 31 33 35 36 38 62 64 66 67 68 69 74 75 77 78 81 83 86 87 88 89 93 300 02 07 08 10 14 15 17 19 38 39 44 45 46 47 48 49 51 53 54 55 57 58 59 66 69 71 72 73 మరియు 75

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు:

8 83 93 114 19 39 73 93 292 97 303 05 12 22 23 37 40 50 56 60 61 మరియు 65

నెహ్రూ అనంతరం

అరాచకం నివారణలో కేంద్రనాయకుల ప్రముఖపాత్ర

శ్రీ ధేబర్ ప్రశంస: పార్టీసమైక్యతా తీర్మానానికి ఎ. ఐ. సి. సి. ఆమోదం

బెంగుళూరు, జూలై 25: కాంగ్రెస్‌వాదు లందరూ సమైక్యమై సంస్థను పటిష్టం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసే తీర్మానాన్ని నేడు ఉదయం మరికొంతసేపు చర్చించిన అనంతరం ఎ. ఐ. సి. సి. సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

తీర్మానంపై ఉద్వేగపూరిత ధోరణితో తీవ్ర చర్చ జరిగింది. సంస్థలో చీలికలకు, స్పర్థలకు పార్టీ అగ్రనాయకులే కారణమని పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెస్ వాదులమధ్య ఏర్పడే వివాదాల పరిష్కారానికై ప్రత్యేక బృందాలను అధ్యక్షుడు నియమించేందుకు ఈ తీర్మానం అవకాశం కల్పిస్తుంది.

తీర్మానాన్ని సమావేశం ఆమోదించిన అనంతరం ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ సంస్థలో సమైక్యతా ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ తీర్మానాన్ని పురస్కరించుకొని ఏర్పడుతున్న పార్టీ యంత్రాంగం వివాదాల పరిష్కార బాధ్యతను వెంటనే చేపట్టగలదని శ్రీ శాస్త్రి ఆశాభావం ప్రకటించారు. వివాదాలను దీర్ఘకాలంపాటు కొనసాగనివ్వరాదని ఆయన అన్నారు.

సాధారణ ఎన్నికలు రానున్న విషయం ఎ. ఐ. సి. సి. కి గుర్తు చేస్తూ సమైక్యంగా ఉండనిదే పోటీకి తట్టుకోజాలమని శ్రీ శాస్త్రి అన్నారు.

సమావేశంలో తీర్మానంపై చర్చకు సమాధానం చెప్పిన శ్రీ ధేబర్ కేంద్ర నాయకత్వాన్ని సమర్థిస్తూ నెహ్రూ మృతి అనంతరం దేశాన్ని అరాచకం నుంచి కాపాడారని అన్నారు.

పార్టీ సమైక్యతాసాధన గురించిన అధికార తీర్మానంపై ఎ. ఐ. సి. సి. సమావేశం నేడు ఉదయం చర్చను కొనసాగించింది.

కార్యవర్గ సమావేశం జరుగుతున్న కారణంగా నేడు ఉదయం ఎ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభం కావడం ఆలస్యమైనది. కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల పదవులలోనున్నవారు, తిరిగి ఆ పదవులకు ఎన్నిక కారాదని హైదరాబాద్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని రద్దుచేయాలనీ వచ్చిన అనధికార తీర్మానాన్ని, తదితర తీర్మానాలను కార్యవర్గం నేడు ఉదయం పరిశీలించినది.

కాంగ్రెస్‌వాదులు నేడు పార్టీని అంటిపెట్టుకొని ఉంటున్నది అది సాధించిన ఫలితాలవల్ల కాదనీ, తద్వారా పదవులు, అధికారం ప్రాప్తించే అవకాశం ఉన్నందువల్లనే అని మహారాష్ట్రకుచెందిన శ్రీమతి శాంతా కోటేవా అన్నారు. పార్టీలో వర్గాలను కల్పించేందుకు కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తూ, ఈ ధోరణులు పార్టీకి అనుబంధ సంస్థలైన మహిళా, యువజన సంఘాలలో కూడా ఉన్నాయని ఆమె అన్నారు.

ఎవరైనా వ్యక్తి కాంగ్రెస్ సంస్థకు ఎట్టి సేవ చేయకుండానే మంత్రిపదవి పొంది, ఆరోజునే ఖద్దరువస్త్రాలు కొనుక్కోవడం అసాధ్యంకాదని ఆమె అన్నారు.

గుజరాత్ ప్రతినిధి శ్రీ ప్రభుదాస్‌పట్వారీ మాట్లాడుతూ, ఈ తీర్మానం నిజానికి కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించినది కాదనీ, నాయకులను ఉద్దేశించినదేనని అన్నారు. నాయకులు తమలోతాము సూటిగా చెప్పుకోలేని కొన్ని వాస్తవ విషయాలను ఈ తీర్మానం పరోక్షంగా తెలుపుతున్నదనీ ఆయన అన్నారు.

నేడు కాంగ్రెస్‌సంస్థ ఏమైనా పటిష్టంగా ఉన్నదంటే అందుకు కారణం సాధారణ కాంగ్రెస్‌వాదులేకాని నాయకులుమాత్రం కాదని ఆయన అన్నారు.

రాజులకు, నవాబులకు సర్దార్ పటేల్ ఉద్వాసన చెప్పారు. కాని కాంగ్రెస్ మంత్రులనే కొత్తరకం రాజులు, నవాబులు అవతరించారనీ, సేవానిరతిబల్లనే కాంగ్రెస్‌వాదుల గౌరవాదరాలను పొందిన శ్రీ కామరాజ కాంగ్రెస్ అధ్యక్షపదవికి తిరిగి పోటీచేయకుండా ఉంటేనే ఆదర్శప్రాయులు కాగలరనీ శ్రీ పట్వారీ అన్నారు.

కేరళకుచెందిన శ్రీ కె. యస్. చండి మాట్లాడుతూ యిలా అన్నారు:— వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్‌వాదులు తామంతా సహోదరులమని భావించాలి. వివిధప్రాంతాల మధ్య అభివృద్ధిలో వ్యత్యాసాలున్నాయి. పోషిస్తు సిద్ధాంతాదర్శాలకు అది అనుగుణంకాదు. కాంగ్రెస్‌వాదులు అల్పమైన విభేదాలను విస్మరించి దారిద్ర్య, నిరుద్యోగాలనేవాటినుంచి దేశానికి విముక్తి కల్పించాలి.

మహారాష్ట్ర ప్రతినిధి శ్రీ రాజభోజులా అన్నారు:—తీర్మానంలో సూచిస్తున్నట్లుగా వివాదాల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడం అనవసరం. అట్టి కార్యకలాపాలను చక్కబెట్టడానికి పార్లమెంటరీబోర్డు, కార్యవర్గం చాలును.

కేరళ ప్రతినిధి శ్రీ పరాయిల్ పంపుడ్డీన్ యిలా అన్నారు:— కాంగ్రెస్‌వాదులలో వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేస్తున్న యంత్రాంగం సమర్థతాయుతమైనదిగా, ఉండాలి. వివాదాలను ఏర్పడిన వెంటనే తొలగించకపోతే, తదుపరి వాటిపరిష్కారం కష్టసాధ్యం కాగలదు.

మహారాష్ట్ర ప్రతినిధి శ్రీమతి శారదా ముఖర్జీ యిలా అన్నారు:—ఆసియా దేశాలలో నేడు కల్లోలిత పరిస్థితి లేర్పడినది. వాటిదృష్ట్యా కాంగ్రెస్‌లో సమైక్యత అత్యంత అవశ్యకం. అలా జరగనిపక్షంలో విదేశాలు మన భూభాగంపైననే తమపోరాటం జరిపే ప్రమాదం ఉన్నది.

కాంగ్రెస్ దృఢతరంగా కాకపోతే, అంతర్జాతీయరంగంలోని అగ్రరాజ్యాలు మన దేశాన్ని విచ్ఛిన్నం చేస్తాయి.

జాతీయ సుస్థిరత్వానికి కూడా ఈ సమైక్యత అత్యంత ప్రధానం.

పార్టీ సమైక్యతకు హానికరంగా మెలిగే కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణచర్యలు గైకొనే అధికారం కాంగ్రెస్ అధ్యక్షుడికి ఉండాలి. ఈ సూచనతోకూడిన సవరణను ఆమె ప్రతిపాదించారు.

ఉత్తరప్రదేశ్ సభ్యుడు రాజేంద్రప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనాయకులలోనే స్పర్థలు, వైషమ్యాలున్నాయనీ, తత్ఫలితంగానే సంస్థ వాతావరణం కలుషితమవుతున్నదని అన్నారు.

చర్చకు శ్రీ ధేబర్ సమాధానం

తీర్మానంపై చర్చకు సమాధానం చెబుతూ శ్రీ యు. ఎన్. ధేబర్ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని అభినందించారు. నెహ్రూ మరణించినప్పుడు దేశంలో అరాచకపరిస్థితు లేర్పడగలవని యావత్ప్రపంచం భావించింది. అట్టిపరిస్థితిలో ఈ నాయకత్వమే దేశాన్ని కాపాడింది.

కేంద్ర నాయకత్వంపై నిశితవిమర్శలను ప్రస్తావిస్తూ అప్పుడప్పుడు ఆ విమర్శించడం మంచిదేనని ఆయన అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు: ఎ. ఐ. సి. సి. సమావేశం సభ్యులు నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను తెలుపవలసిన వేదిక. గత 50 సంవత్సరాలకాలంలో కాంగ్రెస్ గాంధి, నెహ్రూల అప్రతిహత నాయకత్వంక్రింద ఉన్నదనే విషయం విస్మరించరాదు. నెహ్రూ మరణించినప్పుడు కొన్ని విభేదాలు అగ్రస్థాయిలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ సంస్థ సమచితంగా వ్యవహరించలేదా?

నెహ్రూ తదనంతరం అరాచకత్వం నుండి కాంగ్రెస్‌సంస్థే దేశాన్ని కాపాడింది. నేనీ విషయాలు ప్రస్తుత నాయకులను సంతోషపెట్టడానికై చెప్పడంలేదు.

నెహ్రూ తదనంతరం భారతదేశంలో నాయకత్వం మృగ్యం కాగలదని ప్రపంచం భావించింది. నెహ్రూ తదనంతరం నాయకులలో విభేదాలు తలెత్తగలవనే అనుకున్నారు.

అయితే ఆ విభేదాలున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు సమైక్యం కావడమే మహత్తర విషయం.

ప్రపంచంలోఎల్లా మహోజ్వల ప్రజాస్వామ్యదేశమైన భారత్ గత సంవత్సర కాలంలో ప్రశంసనీయంగా మెలగింది.

సమైక్యతాసాధనకై కేంద్రస్థాయిలో సర్వవిధాలా యత్నించడం జరిగింది.

తీర్మానానికి వచ్చిన సవరణలు చాలావరకు నిరోధించాల్సినవే కాని అవి ఈ తీర్మానానికి సంబంధించినవికావు. పార్టీలో వివాదాల పరిష్కారానికి బృందం ఏర్పాటును పర్కింగ్ కమిటీకాక ఎ. ఐ. సి. సి. సమావేశమే నియమించాల్సిన సవరణను ప్రస్తావిస్తూ, సమర్థతతో మెలగుతున్న కార్యవర్గంపట్ల విశ్వాసాన్ని ప్రదర్శించవలసిందని సభ్యులను ఆయన కోరారు.

తీర్మానంపై తెచ్చిన సవరణ లన్నిటిని శ్రీ యస్. యస్. మిశ్రా మరియు మిగతావారు ఉపసంహరించుకున్నారు. శ్రీ మిశ్రా సవరణ వోటింగ్‌లో వీగిపోయింది. తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

క్రికెట్

ఇంగ్లండ్‌కు ఆరువికెట్లకు 286 పరుగులు: 91 పరుగులుచేసి బారింగ్టన్ రన్‌ఔట్

లండన్, జూలై 25: దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్టుల మధ్య ఇక్కడి జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ జట్టు నిన్న ఆట ముగిసే సమయానికి తన మొదటిఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 286 పరుగులు తీసింది.

కెప్ బారింగ్టన్ ఒక్కడే 91 పరుగులను సాధించాడు. అంతకుముందు ఇంగ్లండ్ మూడు వికెట్లకు 88 పరుగులను తీసింది. బారింగ్టన్ ఇంకా తొమ్మిది పరుగులు తీసివుంటే సెంచరీని సాధించివుండేవాడు.

అయితే దక్షిణాఫ్రికా ఆటగాడు కోట్స్ బ్లాండ్ చేతిలో రన్‌అవుట్ కావడంతో అతడికి ఆ అవకాశం పోయింది.

స్కోరు వివరాలు: దక్షిణాఫ్రికా మొదట ఇన్నింగ్స్—280 పరుగులు.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్: బాయ్‌కాట్—31, బార్బర్—56, ఎల్రిక్—0, బారింగ్టన్—91, కవుడ్రే—29, స్మిత్—26, పార్క్స్ (నాట్‌అవుట్)—26, టిట్మస్ (నాట్‌అవుట్)—22, అదనపు పరుగులు—7 మొత్తం—287 (ఆరువికెట్లు నష్టం.)

అలెన్‌ఫాక్స్ ఓటమి

హిల్వర్‌సమ్ (హాలెండ్), జూలై 25: ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ పోటీలో పురుషుల సింగిల్స్‌లో హాలెండ్ ఆటగాడు టాన్‌ఓకార్, అమెరికా ఆటగాడు అలెన్ ఫాక్స్‌ను 6—0, 6—2, 9—7 గేములతో ఓడించి ఫైనల్స్‌కు చేరుకొన్నాడు.

స్ట్రీల సెమీఫైనల్స్‌లో పశ్చిమజర్మనీకి చెందిన ఎడ్డాబుడింగ్, అర్జెంటీనాకుచెందిన నార్మబేలిన్‌ను 7—5, 6—8, 6—4 గేములతో ఓడించింది.

ఫ్రెడ్డీమిల్స్ మృతి

లండన్, జూలై 25: లైట్ హెవీవెయిట్ బాక్సింగ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ అయిన ఫ్రెడ్డీమిల్స్ నిన్న ఇక్కడ అనుపత్రిలో మరణించాడు. మిల్స్ తుపాకీతూటాలకు గురిఅయినాడని పోలీసులు చెప్పారు.

గంగానది వరదలు: హనుమాన్ గఢ్ ముంపు

జైపూర్, జూలై 25: గంగానది ఎరుపు నీరు విస్తు హనుమాన్‌గఢ్‌లో ప్రవేశించినందున రైలుస్టేషన్‌కు పూరికి మధ్యనున్న ప్రధాన మార్గానికి పెద్దగుంటలు గండ్లు పడినవి. ఎర్రటితంగా రాజస్థానులకు అంతరాయం ఏర్పడింది.

అయితే రైళ్ళకు మాత్రం అంతరాయం కలుగలేదు.



మా ర్కె టీ - దా సి ప్ర క్క న ము ము గు కి ల్వ

విజయవాడలో

సత్యనారాయణపురం మార్కెట్

"కాకరకాయలు ఎలా కొన్నారండి ?" అని సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌వద్ద రోడ్డుమీద ఉన్న కూరగాయలమార్కెటు నుండి తిరిగి వస్తున్న 'ఆంధ్రపత్రిక' ప్రతినిధిని ఆ మార్కెటుకు పోతున్న ఒక ముసలి ప్రశ్న ప్రత్యక్షించింది. "సవాశేరు 15 పైసలుట" అన్న సమాధానం విని "ఊళ్లో మండి పోతున్నదిబాబూ! అక్కడ 20 పైసలండి" అన్నది. చకచకగా అని ఫాలాపురంనుండి వస్తున్నట్టు కనిపించింది. ఉదయం అక్కడ చాలా రద్దీగాకూడ ఉంటుంది.

మరీ పడిరోడ్డుమీదే యీ మార్కెటు. ఇతర రాకపోకలకేమీ ఆస్కారమేలేదు. రోడ్డుకు రెండుప్రక్కలా తట్టలు పెట్టుకొని, గుడ్డలు పరుచుకొని కూరగాయలు అమ్ముతూ ఉంటారు. సగంవేలమీద, సగం తట్టల్లో, గుడ్డల్లో ఉంటాయి. వానాకాలంలో బురదలోనే మునిగిపోతుంటాయి. ఎండాకాలం ఎండలకు, వానాకాలం వర్షాలకు తట్టుకుంటూ అక్కడే అమ్ముకుంటున్నారు. అన్ని యిబ్బందులూ పడుతూ అనేకమంది ప్రజలు, వృద్ధులు, బాలురు, స్త్రీలు, పురుషులు మార్కెటుకు అక్కడికి వస్తూనే ఉన్నారు.

సత్యనారాయణపురం స్టేషన్‌వద్ద యీ మార్కెటు ఎప్పుడు పుట్టిందో తెలియదు కాని, అక్కడ కూరలు అమ్ముతూ నడి యువ్వనంలోఉన్న ఒక యువతి పెదవుల సందులనుండి చిరునవ్వులు చిలికించుకుంటూ కూరగాయలు కొనుపోయిన "ఆంధ్రపత్రిక" ప్రతినిధిని "ఏమికావాలండి" అని ప్రశ్నించిన మీదట - జరిగిన సంభాషణలో ఆ మార్కెటు పుట్టుపూర్వోత్తరాలు చాలావరకు తేలాయి.

"ఎన్నాళ్లబట్టీ నువ్విక్కడ వ్యాపారం చేస్తున్నావు" అన్నవత్తుకు, "యిప్పుడాబాబూ! నా చిన్నతనంకాదనుండి యిక్కడే కూరలమ్ముతున్నా" అని సమాధానం చెప్పింది. ఆ యువతికి బహుశా పాతిక సంవత్సరాలు ఉండవచ్చు. అంటే దాదాపు 15 సంవత్సరాలుగా అక్కడ యీ మార్కెటు సాగుతోందని అర్థమవుతోంది. "ఇక్కడ యీ మార్కెటు ఎప్పుడు ప్రారంభమయింది" అని యిద్దరు ముగ్గురు వ్యాపారంచేసే వృద్ధులను, అక్కడికి నిత్యం కూరలకోసం వచ్చేవారిని విచారించగా అదే విషయం తేలింది. అప్పుడు 20 కొట్లే ఉండేవనికూడ ఆ యువతి విశదంచేసింది. ఇప్పుడుచూస్తే 200 కొట్లకుపైగా కనిపిస్తున్నాయి. సగటుసకొట్టుకు ఎంతలేదూ అరుగుతుందనే విచారణకు ఒక చిన్నకొట్టు వ్యక్తి "రోజుకు 15 రూపాయలు చులాగ్గా అమ్ముతాం" అన్నాడు. ఆ యువతి దుకాణం పెద్దది. మంచి సీజన్‌లో రోజుకు 200 రూపాయలుకూడ అమ్మేదట.

ఇక్కడ కేవలం కూరగాయలేకాదు అమ్మేది. ముందుబారంతా పెరుగు. పెరుగు అమ్మేవారు ఎక్కువగా ముదుసలులు. దాదాపు 30 మంది అమ్ముతుంటారు. కూరలు, పెరుగు మాత్రమే యిక్కడ దొరుకుతాయేమో అనుకుంటే కొంచెం ప్రక్కగా అవేవో గుండ్రంగా లెల్లగా కనిపించాయి. ఏమిటో అని పోయి చూస్తే, కోడిగ్రుడ్లు. అంతేకాదు. మరికొంచెందూరాన చేపలుకూడ అప్పుడప్పుడు లభిస్తాయట. అంటే కూరలు, పెరుగుతోపాటు యిక్కడ గ్రుడ్లు, చేపలు కూడ బాహాటం చేస్తున్నాయన్నమాట. సాధారణంగా మార్కెట్లు కూరగాయలకు పేరు చేపలు, మాంసానికి పేరే ఉంటాయి. కాని యిక్కడ అన్నీ సహజీవనం చేస్తున్నట్టుంది. ఇంత వ్యాపారం యిక్కడ ఉదయం మొదలు మధ్యాహ్నంవరకే ఉంటుంది. సాయంకాలానికి ఒక్కరైనా కనిపించరు.

దానంతట అదే రోడ్డుమీదనే తరూరైన యీ మార్కెటుకు రావటానికి ఒక్కటే మార్గం. అది సత్యనారాయణపురం రైల్వే గేటుకు దగ్గరగా శ్రీ వాగేశ్వరరావువీధిలో రోడ్డునుండి సంగీతకళాశాలమీదుగా పోయే బారురోడ్డు. ఈ రోడ్డు మార్కెటువరకు అసహ్యకరమైన దృశ్యాలతో దుర్గంధపూరితమయ్యేలా ఉంటుంది. పట్టణానికి యీ దృశ్యం అవమానకరమేకాక అక్కడ కూరగాయలుకాని, వంటకాలు భుజించే ప్రజలు అనారోగ్యంకూడ. పైగా మధురమైన సంగీతం లయబద్ధమైన నృత్యం నిత్యం వినవలసేందుకు ప్రభుత్వంవారు అక్కడ ఒక సంగీతకళాశాల ఏర్పాటుచేస్తే వారు యీ మలినప్రాంతంలో మనోహరమైన సంగీతం ఎలా అబ్బుతుందో భగవంతుడికే తెలుసు. ఈ కళాశాలప్రక్కనే ఒక విశాలమైన భూభాగం. ఈ వాతావరణంలో యీ స్థలం అంతా జలమయమే. వానలు తగ్గి తరువాత అసీరు అక్కడే నిలిచి దుర్గంధానికి నిలయం అవుతుంది. ఇంతటి అసహ్యకర, అనారోగ్యకరమైన పరిస్థితులను పురపాలక సంఘంవారు ఏమాత్రం బాగుపరచక పోగా అక్కడ నిత్యం 'కంపోస్టు' అంటే పట్టణంలోని మంచూత్రాలతో మిళితమైన నానా చెత్తాచెదారం అంతా అక్కడ లారీలలోనుండి కుప్పలుబండ్లలోను కుమ్మరిస్తారు.



నడి రోడ్డుమీద కానవచ్చే దృశ్యం

ఈ మార్కెటును యిక్కడనుంచి తీసివెయ్యాలనే ఉద్దేశంతో అక్కడికి సమీపంలోనే గాంధీనగరం, దుర్గాపురం పరిపాద్దూలో ఒక పెద్ద మార్కెటు కట్టాలని సంకల్పించారు. ఆ మార్కెటుకు పట్టణంలో ప్రఖ్యాత న్యాయవాదులుగ వాసికెక్కి కొంతకాలం పురపాలకసంఘ అధ్యక్షులుగానున్న శ్రీ శేషులు శ్రీ రాజగోపాలాచారిపేరు పెట్టారు. అందులో స్టాలు నిర్మించటానికి రు. 1,63,000—లు ఎస్టిమేటు అమోదించారు. ఇప్పటికి దాదాపు సంవత్సరంక్రిందటనే పని చాలావరకు పూర్తిఅయింది. ఒక లక్ష రూపాయలదాకా ఖర్చయింది. సంవత్సరం నుండి పూర్తికాకుండానే నిలిచిపోయింది. దీన్నిగురించి కొన్నినెలలక్రితం ఒక పురపాలక సంఘ సమావేశంలో కొంత గొడవ జరిగింది. మార్కెటువని ఎండుకు నిల్చిపోయిందని సభ్యులు అడగటం, చివరకు సిమెంటుకోటా వారాయి అన్నా పరవటం అవసరం. తినే ఇబ్బంది ఉండదు.

తరువాత అసలు సమస్య ఎక్కడికి వెళుతుందో అర్థంకాదు. ఎక్కువచేయమని ప్రభుత్వాన్ని అర్థించామని కమిషనరు సమాధానం చెప్పటం జరిగింది. అంతేకాని తరువాత పనేమీ జరగలేదు.

ఇంత ఖర్చుపెట్టింతరువాత ఎప్పటికో ఒకప్పటికి మార్కెట్ పూర్తికాక తప్పదు. పూర్తి అయింతరువాత ఈ మార్కెటు సత్యనారాయణపురం, గాంధీనగరం, దుర్గాగ్రహారం, దుర్గాపురం, రామనగరం, బావాజీపేట, ప్రాంతాలకు బాగా ఉపయోగపడుతుంది. మరి అంతదాకా ఇలాగే ఉండాలా? బాగుపరచటకు యేమైనా సాధ్యమేమో ఆలోచించాలి. పురపాలక సంఘ అధికారులకు ఏమైనా చేద్దాం అని అభిప్రాయం ఉందారి కాని సాధ్యం కానిది ఏముంది ? ముందు మార్కెటుకు పోయే జనానికి మార్గం మనోజ్ఞంగా ఉండాలి. అక్కడి భారీ స్థలం దృశ్యాలు పోవాలి. కనీసం కంచెవేసి అదృశ్యాలు ప్రజలకు కనపడకుండా అయినా చెయ్యాలి. ఆ పాడుగునా గోడ కట్టక పోయినా తాత్కాలికంగా బొంగులుపాతి తడికలు కట్టేస్తే ఆ బొంగులకే పాడుగునా వందిరి దింపవచ్చు. దుకాణాల వాళ్లకు పైన ఒక అచ్ఛాదన ఏర్పడుతుంది. వానకు ఎండకు ఇబ్బంది ఉండదు. కేవలం నేలమీదనే తట్టలు పెట్టుకోటం, గుడ్డలు పరుచుకోటం కాక క్రింద వారాయి అన్నా పరవటం అవసరం. తినే ఇబ్బంది ఉండదు.



ముక్కులు ముసుకొని ఎయినింద వలసిన స్థితిలోవున్న మార్కెట్ రోడ్డు

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం; జూలై 27

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 వయొలిన్ యుగళం 7.45 వీణ 8.15 విజయవాడవారి .

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.30 వాద్యగోష్ఠి 2.00 సుగంధంగీత్ 2.20 భీమ్‌సేన్‌జోషి 2.30 పాఠశాలకు (ఆంగ్లం).

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వరె 7.15 బి వరె 7.45 రేడియో వార్తావాహిని 8.00 మీరు కోరిన పాటలు 8.30 వీణ 9.30 శంఖధ్వని 10.00 వీణ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి
(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె.

మ. 11.45 ఎ వరె 12.30 ఎ వరె 2.10 వయొలిన్‌యుగళం 2.30 ఎ వరె

సా. 6.00 ఎ వరె 6.20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 జానపదగేయాలు 7.45 ఎ వరె 8.30 వయొలిన్ యుగళం 8.55 ఎ వరె 9.15 వికాస తరంగిణి 9.30 ఎ వరె 10.00 ఎస్. సి. సత్యనారాయణ 10.30 ఎ వరె 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 చతురంగం 7.30 నిస్సార్ హుస్సేన్‌ఖాన్ 8.15 ప్రాంజలి 8.30 వయొలిన్.

మ. 11.30 లలిత సంగీతం 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 వేణువు 12.15 వార్తలు— వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.30 గానసుధ .

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 చిత్రతరంగిణి 7.45 రేడియో వార్తావాహిని 8.00 ఉభయకుశలోపరి 8.15 లలిత సంగీతం 8.30 వయొలిన్ 9.30 శంఖధ్వని 10.00 చల్లపల్లి కృష్ణమూర్తి 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుల్ వాక్కు 7.15 త. వా. 8.00 మధురగీతం

మ. 12.30 పాఠశాలకు 1.00 స్త్రీలకు 1.30 గానమంజరి 1.50 గీత మంజరి 2.00 త. వా. .

సా. 5.30 కె. రాజగోపాల్ 6.05 ప్రాంతీయ పెయిదిగల్ 6.20 గ్రామస్థులకు 7.15 త. వా. 7.30 లలిత సంగీతం 7.45 బి వరె 9.00 సంగీతమాల 9.15 చిత్రగానం 9.30 ముస్నేట్రపాడై 9.45 కవిచోల్ కేళీర్ 10.00 సంగీదామృతం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి
(211.3 మీ)

ఉ. 6.45 ఎ వరె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరె .

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 ఎ వరె 1.00 ఆండాల్ పరిపంపాన్ 1.40 గీతమంజరి 2.00 మధుర గీతం

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6.35 కె. రాజగోపాల్, కె. ముత్తుకృష్ణన్ 7.15 వేణువు, క్లారినెట్ 7.30 సీరియల్ నాటిక 9.30 'పూజాఫలము' 10.35 ప్రసార సమాప్తి.

ఎరువుల సప్లయిలో రాష్ట్రానికి క్లిష్టస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 24:

రాష్ట్రంలోని ఎరువుల పరిస్థితిపట్ల వ్యవసాయ శాఖ డైరెక్టరు డాక్టర్ టి. వి. రెడ్డి నేడు తన ఆందోళనను వ్యక్తపరిచారు. రైతుల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రానికి, కేంద్రం ఎరువుల కోటాలు పెంచకపోయినట్లయితే రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి బాగా దెబ్బ తింటుందని డాక్టర్ రెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ ఎన్నోసార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ, రాష్ట్రావసరాలకు అనుగుణంగా ఎరువుల కోటాను పెంచే విషయంలో కేంద్రం నుంచి ఎటువంటి జవాబు రాలేదని డాక్టర్ రెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రానికి సంవత్సరానికి ఆరు లక్షల టన్నుల ఎరువులు కావాలి. అయితే 2.9 లక్షల టన్నుల ఎరువులను మాత్రమే ఈ ఏడాదికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.

ఎరువులను ఎక్కువగా వాడాలన్న అభిలాష వ్యవసాయదారులలో రానురాను ఎక్కువవుతోంది. వారి అవసరాలను తీర్చేందుకు ఏదో ఒకటి చేస్తేనే తప్ప లేనట్లయితే వారి మనో నిబ్బరం దెబ్బతింటుంది.

ఖరీఫ్ సీజన్‌కు 2.9 లక్షల టన్నుల ఎరువులు కావాలని రాష్ట్రం కోరగా కేంద్రం 1.45 లక్షల టన్నులను ఇస్తానని వాగ్దానం చేసింది. కాని, నిజానికి రాష్ట్రానికి కేంద్రం 62 వేల టన్నులనే ఇచ్చింది. ఎరువుల దిగుమతులలో ఏర్పడిన అసంతృప్తికర పరిస్థితే ఇందుకు కారణమై ఉండవచ్చునని శ్రీ రెడ్డి అన్నారు.

ఎరువుల అవసరాలకు రేపం మొత్తం మీద 70 శాతం వరకు దిగుమతులపై ఆధార పడవలసి ఉంది.

త్వరలోనే విశాఖపట్నం, కొత్తగూడెం ఫ్యాక్టరీలలో ఎరువుల ఉత్పత్తి ప్రారంభం కానున్నప్పటికీ, రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడ వచ్చునే భయాన్ని శ్రీ రెడ్డి వ్యక్తపరిచారు.

పశ్చిమగోదావరికి బియ్యం కొరత ఉండదు

జిల్లా కలెక్టరు హామీ

ఏలూరు, జూలై 24—ఈ ఏడు బియ్యం విషయమై పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు ఆదుర్దా పడవలసరం లేదనీ, అవాంతర పరిస్థితిని ఎదుర్కోగలిగేందుకు ప్రభుత్వం వద్ద 10 వేల టన్నుల అక్కుళ్లు నిల్వ ఉన్నాయనీ జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివదాస్ ఇటీవల పత్రికా విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "చిల్లర బియ్యం వర్తకులు, టోకు వర్తకులవద్ద నుండి బియ్యం తెచ్చుకొని బాహాటంగా అమ్ముతున్నారన్నారు. ఈ విధంగా స్వచ్ఛంద వర్తకుల వ్యాపారం జరుగుచున్నప్పుడు అధికారులు జోక్యం కల్పించుకోలేదు. ఒకవేళ చిల్లర వర్తకులకు టోకు వర్తకులవద్ద బియ్యం దొరక్కపోతే, రైతులవద్ద ఉన్న నిల్వలనుండి ధాన్య పేకరణచేసి, మిల్లర్లకు పప్పగించి, మిల్లర్లకు, చిల్లర వర్తకులకూ, సంబంధం కల్పించి, బియ్యం లభ్యమయ్యే చర్యలు తీసికోబడతాయి. రైతులవద్ద ఇంకా తగినంత నిల్వలు ఉన్నాయి. అదీ కాక అవసరానికి ఉపయోగించే నిమిత్తం ప్రభుత్వ వద్దనే ఈ జిల్లాలో 10 వేల టన్నుల అక్కుళ్ల బియ్యం నిల్వ ఉన్నది. కనుక ఈ సంవత్సరం ఎట్టి ఆదుర్దాకూ తావులేదు. అక్కుళ్ల బియ్యం ఎగుమతి అవుతున్నాయనే వార్త సరికాదు. గత 2 వారాలుగా అక్కుళ్ల బియ్యం ఎగుమతి నిలిపి వేయబడింది. ఎక్కడో మన రాష్ట్రంలోనే ప్రత్యేకావసరాల దృష్ట్యా వందా అరవందా టన్నులు పంపించడం జరిగింది. ఎగుమతి అయ్యేని ఇక్కడ ప్రజలు వాడని బంగారు తీగెలు, నర్సర్లు, గంకలూ మొదలైనవి మాత్రమే. ఈ జిల్లానుండి ఇక అక్కుళ్ల బియ్యం ఎగుమతి చేయ వీలులేదని మొన్న జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో తెలిపాను. ప్రభుత్వం అందుకు అంగీకరించింది." (స్వ.వి.)

—:o:—

సమితిలో ప్రతినిధిగా గోల్డ్‌బర్గ్ నియామకం

అమెరికా సెనేట్ ఉపసంఘం ఆమోదం

వాషింగ్టన్, జూలై 23—ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నియామకాన్ని సెనేట్ విదేశ వ్యవహార సంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. స్వర్గీయ అడ్లాయ్ స్టీవెన్‌సన్ స్థానంలో ఈ నియామకం జరిగింది.

భారత రాయబారిపై జావాలో దౌర్జన్యం

న్యూఢిల్లీ, జూలై 24 : జావా మధ్య ప్రాంతంలో సురేక్రకార్తో భారత రాయబారిని ఇదువందల మంది ఇండోనేషియన్లు చుట్టు ముట్టి దౌర్జన్యానికి పూనుకొన్న ఉదంతంపై పూర్తి వివరాలను తెలియచేయ వలసిందని ప్రభుత్వం కోరింది.

ఈ సంఘటన గత మంగళవారం నాడు జరిగింది.

భారత ప్రభుత్వం ఇండోనేషియాకు ఈ విషయంపై లక్ష్యపు తెలిపే అవకాశం లేక పోలేదు.

వియత్నాం భవిష్యత్తు

అక్కడివారే నిర్ణయం తీసికోవాలని శాస్త్రి

న్యూఢిల్లీ, జూలై 24: వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారం అసాధ్యమని, ఆ సమస్యలో జోక్యం వున్న అన్ని వర్గాలను కూడ గట్టుకుని ఒక రాజకీయ పరిష్కారం కనుగొనటమే ముఖ్యమని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

బయటివారి జోక్యం ఎంతమాత్రం లేక, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనటానికి వియత్నాం ప్రజలకు స్వేచ్ఛ కలుగజేయటమే తుది పరిష్కారమని యుగోస్లావ్ పత్రికా విలేకరులతో జరిపిన గోష్ఠిలో ప్రధాని అన్నారు. అక్కడ యుద్ధ సన్నాహాలు చేయటం అన్నివర్గాలు మానివేసినట్లయితే ఆ సమస్యకు ఏదో ఒక పరిష్కారం కనుగొనటానికి వీలుకలుగుతుందని తమకు నమ్మకం వున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

జూలై 28 వ తేదీన యుగోస్లావియా వెడుతున్నప్రధాని శ్రీ శాస్త్రి తాము శ్రీ టిటోతో వియత్నాం సమస్యపై చర్చలు జరుపగలమని అన్నారు.

యుగోస్లావియా పత్రికా ప్రతినిధులు శ్రీ రోగనావిక్, శ్రీ రెడ్‌డిక్‌కోవిక్, శ్రీ జెల్మనోవిక్‌లు ప్రధానితో గోష్ఠి జరిపారు.

కొసిగిన్‌తో చర్చలు

పశ్చిమజర్మనీ అధ్యక్షునికి శ్రీ హారిమన్ వివరణ

బాన్, జూలై 23—అమెరికా అధ్యక్షుని సంచార రాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ నేడు పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు శ్రీ హెన్‌రిచ్ ల్యూబ్కేను కలుసుకొని, ఈ వారంలో తాను రష్యా ప్రధాని శ్రీ కొసిగిన్‌తో జరిపిన మంతనాలు నిర్దిష్టమైన ఫలితాలను యివ్వలేదని చెప్పినట్లు పశ్చిమ జర్మనీ అధికార వర్గాల వారు పేర్కొన్నారు.

పెద్ద సమస్యల విషయంలో రష్యా విధానాలలో మార్పువచ్చినట్లు విశ్వసించడానికి కారణం కన్పించడంలేదని శ్రీ హారిమన్ పశ్చిమ జర్మనీ ఉన్నతాధికారులతో జరిపిన సంప్రదింపులలో చెల్లడించినట్లు ఆ వర్గాలవారు చెప్పారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షునితో వియత్నాం వివాదం గురించి కూడా శ్రీ హారిమన్ ప్రస్తావించారు.

—:o:—

సరిహద్దుపోరాటం ఖైదీల మార్పిడి

పాకిస్తాన్‌తో ఒప్పందం జరగలేదని వివరణ

న్యూఢిల్లీ, జూలై 24 : కచ్ ప్రాంతంలోను, సరిహద్దు తదితర రంగాలలోను ఉభయ పక్షాలకు పట్టుబడిన ఖైదీల మార్పిడికై భారత్— పాకిస్తాన్‌ల మధ్య ఎట్టి ఒప్పందం జరగలేదని విదేశ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఖైదీల పరటాయింపుపై ఒప్పందాలు కుదిరినట్లు అధికార వర్గాలను ఉదహరిస్తూ కరాచీలో వెలువడిన వార్తపై ఢిల్లీలో అధికార ప్రతినిధి ఆ విధంగా స్పష్టం చేశారు.

ఈ విషయం పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం ప్రస్తావించిందనీ ఖైదీల పరటాయింపులో అనుసరించవలసిన పద్ధతులను గూర్చి సంప్రదింపులు కొనసాగుతున్నాయనీ అధికార ప్రతినిధి వివరించారు.

సరిహద్దు అన్ని రంగాలలో పట్టుబడిన ఖైదీల పరటాయింపుకు పాకిస్తాన్ సంసిద్ధమేనా అని భారత్ వివరణలు కోరింది. ఖైదీల జాబితాలను కూడా పరస్పరం అందజేసుకోలేదు.

కచ్ సరిహద్దు సమస్యపై ట్రిబ్యునల్ ఏర్పాటు గురించి చర్చించే నిమిత్తం ఆగస్టు 16న మంత్రుల స్థాయి సమావేశం జరగాలని పాకిస్తాన్ సూచించింది. కాని ఇంకా ఆ విషయంపై అంగీకారం కుదరలేదు.

మంత్రుల సమావేశానికి ముందు జరగవలసి ఉన్న అధికారుల స్థాయి సమావేశం విషయంలో కూడా ఉభయ దేశాల మధ్య ఇంతవరకు అంగీకారం కుదరలేదు. ప్రభుత్వ సహకార్యదర్శుల స్థాయి సమావేశం జరగాలని భారత్ సూచించింది. కాని పాకిస్తాన్ పేర్కొంటున్నట్లు పోలీసు అధికారుల సమావేశాన్ని స్థలం త్రోసివచ్చలేదు.

న్యూఢిల్లీ, జూలై 23 :

భారత్ సేవాసమాజ్ అధ్యక్షుడుగా శ్రీ వీ. జ్ఞానస్ చందీరాలను నియమించటం యీ మధ్యే పాటు యీ పదవిలో ఉంటారు. ఆయన యీనెల 20 న పదవీ స్వీకారం చేశారు.

దీనార్ విలువ తగ్గింపు

యుగోస్లావియా ప్రభుత్వం నిర్ణయం

బెల్‌గ్రేడ్, జూలై 25 : దీనార్ విలువను 66.66 శాతానికి తగ్గించివేయడానికి యుగోస్లావియా ప్రభుత్వం గతరాత్రి నిశ్చయించింది.

రేపు సోమవారంనుంచి అమలులోనికి రానున్న ఈ నిర్ణయం ప్రకారం ఒక అమెరికన్ డాలర్ మారకం విలువ 1250 దీనార్లకు సమానంగా వుంటుంది. ఇదివరలో అయితే 750 దీనార్ల విలువ ఒక డాలర్ విలువతో సమానంగా వుండేది.

నవనీతం
తెలుగు డైజెస్టు, విజయవగరం—1
ఆగష్టు సంచిక ప్రతివారిని ఉర్రూతలూగించే పెక్కు ప్రసిద్ధ రచనల అనువాదాలతో వెలువడుతోంది.
ఏజంట్లు లేవిచోట్ల సమర్థులైన ఏజంట్లు వెంటనే కావలెను.

35ఎం.ఎం హోమ్‌సినీప్రొజెక్టర్
మీ ఇంటిలోనే సినిమా చూచి ఆనందించండి. మీరు కోరిన చిత్రమును మీ గదిలో తెరమీద టార్చి లేక ఎలెక్ట్రిసిటీ సహాయంతో చూడవచ్చును. సినిమాలోలాగ పూర్తి సైజు చిత్రముల నటన, నాట్యం చూడవచ్చును. స్లయిడ్స్‌కూడ ప్రదర్శించవచ్చును. ధర : రు.22 50. వి. పి. పి. చార్జి రు. 4–50; 20 అ. ఫిలిం ఉచితం. అదనపు ఫిలిం గజం 25పై. స్పెషల్ ప్రిన్స్‌గుడ్డ రు.4
Sulekha Traders (AP 27-)
Beat No. 13 Aligarh.

లోయినవి
S S L C రిజిస్టరు నెం. 19934–D గలది నేను రేపేగుంటు నుండి గూడూరు ప్రయాణము చేయుచుండగా పోయినది. దొరికినవారు యీ క్రింది అడ్రసుకు రాసిన తగిన బహుమతి యివ్వగలను. A. Srihari-Rao, Kakumanu, Guntur Dt.

సాతె
ఆరెంజ్ బిస్కట్లు
ప్రియమైన నారింజ రుచిగలవి
సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి. పూనా-2
243 TEL

నమ్మకమైన ఆయుర్వేద సిద్ధ, యునాని మందులకు
ఇండియన్ మెడికల్ ప్రొక్షనర్స్ కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్
అడయార్ మద్రాసు-20 స్థాపితం 1944



* నెం. 19, వైశ్యహాస్టల్ బిల్డింగ్స్, కాచిగూడా. స్టేషన్ రోడ్, హైదరాబాద్–27. * 20/320, పెద్దిభోట్ల వారి వీధి, గవర్నరుపేట, విజయవాడ–2. * ముందు గల మా ఆఫీసుంయందును, * ప్రముఖ కెమిస్టులు, డ్రగ్గిస్టులందరి వద్దను అభించును.

వీని బ్రతుకే మీకు వెలుగుబాట!
MODI SUN BRAND TORCH & LANTERN



మోడీ లాంటర్న్ వర్క్స్ మోడీనగర్ (యు పి.)
టార్చి వర్క్స్
మద్రాసు రాష్ట్రమునకు టార్చి డిస్ట్రిబ్యూటరు :
మెస్సర్స్ ఎస్. ఇబ్రహిం & కంపెనీ, 10, జోన్స్ వీధి, ఎస్పుడి, మద్రాసు—1.
కేరళ రాష్ట్రమునకు టార్చి ఏజెంట్లు :
మెస్సర్స్ గౌరీ అండ్ కంపెనీ, పి. బి. నెం. 68, ఎర్నాకులం.
మెస్సర్స్ వోరియంటల్ ట్రేడింగ్ ఏజెన్సీస్, కాలికట్.
మెస్సర్స్ గౌండర్ జనరల్ స్టోర్స్, పాలక్కాడ్.
మద్రాసు రాష్ట్రమునకు లాంటర్న్ ఏజెంట్లు :
మెస్సర్స్ ఎస్. ఇబ్రహిం & కంపెనీ, 10 జోన్స్ వీధి, ఎస్పుడి, మద్రాసు—1.
కేరళ రాష్ట్రమునకు లాంటర్న్ ఏజెంట్లు :
మెస్సర్స్ ఉషర్ ట్రేడింగ్ కంపెనీ, పి. బి. నెం. 68, ఎర్నాకులం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor; S Sambhu Prasad, Phone: Vijayawada 2667 2660.